# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 24 | శనివారం 25-01-2025 | పేజీలు : 12 | వెల-6


## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు భేటీ

**ఢిల్లీ చీఫ్ బ్యూరో జనవరి 24 పల్లె వెలుగు**

ఏపీ సిఎం చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా దిల్లీ చేరుకున్నారు.శుక్రవారం ఉదయం నార్త్ బ్లాక్ లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్ తో సమావేశమయ్యారు.సుమారు 45 నిమిషాలపాటు కొనసాగిన ఈ భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు.ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరపున విజ్ఞప్తులను ఆమె ముందుంచారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన

-మిగతా 2లో



## మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి నారా లోకేష్

**మంత్రి నారా లోకేష్ ఎక్కడ ఉన్నా**
**మంగళగిరిపైనే తన మనస్సు**
**బిల్ గేట్స్‌ను మంగళగిరి చేనేత శాలువాలతోనే**
**సత్కరించిన సీఎం చంద్రబాబు, నారా లోకేష్**

**దావోస్: చీఫ్ బ్యూరో పల్లె వెలుగు**

ప్రపంచ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సందరరేలోనూ మంగళగిరి చేనేతలపై మంత్రి నారా లోకేష్ తమ అభిమానాన్ని చాటుకున్నారు. బిల్ గేట్స్, లక్ష్మీమిట్టల్ తో ముఖ్యమంత్రితో కలసి సమావేశమైన సందరరేలో మంగళగిరి శాలువాలతోనే వారిని సిఎం చేతులమీదుగా సత్కరించారు.

-మిగతా 2లో



## అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ




**ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లు పిలిచామన్న నారాయణ**
**ప్రపంచ టాప్ 5 నగరాల్లో అమరావతి ఒకటిగా ఉండాలనేదే లక్ష్యమని వ్యాఖ్య**
**250 మీటర్ల ఎత్తుతో అసెంబ్లీని నిర్మిస్తామన్న మంత్రి**

2లో

## ఇక నా భవిష్యత్తు వ్యవసాయం: విజయసాయిరెడ్డి




**విజయసాయి సంచలన ట్వీట్**
**పాలిటిక్స్ నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటన**
**తాను ఏ పార్టీలోకి వెళ్లబోవడంలేదని స్పష్టీకరణ**

2లో

## దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకేళ్లడంపై సీఎం చంద్రబాబు ఫోకస్

**దావోస్ చర్చలతో త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధులు**
**పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశం**



-మిగతా 2లో

**అమరావతి, చీఫ్ బ్యూరో జనవరి 24 పల్లె వెలుగు**

దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చుడంపై ద ృష్టి పెట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బ ృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని,

## ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్

**అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం**
**వందల మందిని డిపోర్ట్ చేసిన అమెరికా పోలీసులు**
**వీరంతా నేరాలు, మాదకద్రవ్యాల రవాణా కేసుల్లో నిందితులే!**

వివరాలు 2లో






## దేశంలోనే అత్యంత ఖరీదైన రిఫైనరీ ఏపీలో

**ప్రాథమిక అంచనా 95 వేల కోట్లు**
**కోస్తా తీరంలో ఏర్పాటుకు బీపీసీఎల్ నిర?యం**
**ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం**
**ఆరు వేల ఎకరాల భూమి అవసరం**
**భూసేకరణ, డీపీఆర్‌కు రూ.6,100 కోట్లు**
**6 నుంచి 9 నెలల్లో డీపీఆర్ సిద్ధం**
**బీపీసీఎల్ డైరెక్టర్ రామకృష? గుప్తా వెల్లడి**

**న్యూఢిల్లీ, ప్రతినిధి పల్లె వెలుగు**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) దేశంలోనే అత్యంత ఖరీదైన ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని నిర?యించింది. నిర్మాణానికి సుమారు రూ.95 వేల కోట్ల వ్యయం అవసరమని ప్రాథమికంగా అంచనా వేసింది. శుక్రవారం బీపీసీఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) వెస్టా రామక ృష? గుప్తా ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏటా తొమ్మిది మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఆయిల్ రిఫైనరీ కం పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని నిర?యించినట్టు తెలిపారు.

-మిగతా 2లో

# దేశంలోనే అత్యంత ఖరీదైన రిఫైనరీ ఏపీలో

దేశంలోని ఆయిల్, పెట్రో కెమికల్ రిఫైనరీల్లో ఇదే అత్యంత ఖరీదైన ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మహారాష్ట్రలోని రత్నగిరిలో రూ.3 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 60 మిలియన్ టన్నుల మెగా ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని భావించామని, కానీ భూసేకరణ సమస్య వల్ల ముందుకు సాగలేదని వివరించారు. ఏపీలో ఏర్పాటు చేయబోయే ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కోసం భూసేకరణ, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్), ఫీడ్ బ్యాక్ అధ్యయనాల కోసం ప్రీ ప్రాజెక్టు కార్యక్రమాల కింద రూ.6,100 కోట్లు ఖర్చు చేయడానికి బీపీసీఎల్ బోర్డు ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం మూలధన రాయితీలు అందిస్తుందన్నారు. అయితే ఆర్థిక మద్దతుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం ఎటువంటి సంకేతాలు ఇవ్వలేదని వెల్లడించారు. డీపీఆర్, ఫీడ్‌బ్యాక్ అధ్యయన నివేదికలకు ఆరు నుంచి తొమ్మిది నెలల సమయం పడుతుందని తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ప్రాజెక్టు ఖర్చు రూ.95 వేలకోట్లు ఉంటుందన్నారు. నివేదికలు వచ్చిన తర్వాత మొత్తం ప్రాజెక్టు ఖర్చు ఎంత ఉంటుందో అంచనాకు రావొచ్చని వివరించారు. జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా చేపట్టాలని చూస్తున్నామని చెప్పారు. మొత్తం ఎంత వ్యయం అవుతుందనే అంచనాకు వచ్చిన తర్వాత 48 నెలల్లో ప్రాజెక్టు పూర్తవుతుందని, వినియోగంలోకి వస్తుందన్నారు. కోస్తా తీర ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నామని, భూమి కూడా గుర్తించామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు 6,000 ఎకరాల భూమి అవసరమని, భూసేకరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఏటా 3–3.5 మిలియన్ టన్నులు పెట్రోల్, డీజిల్.. 3.8–4 మిలియన్ టన్నులు పెట్రో కెమికల్స్ ఫీడ్ స్టాక్ ఉత్పత్తి సామర్థ్యం ఉంటుందని వివరించారు. ఈ ప్రాజెక్టు 2040 వరకు భారతదేశ ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి సరిపోతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటికే మూడు (ముంబై, కొచ్చి, మధ్యప్రదేశ్‌లోని బినాల్లో) రిఫైనరీలను ఏర్పాటు చేశామని, ఏపీలో నాలుగోది ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు.

**రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనరీ**

రాజస్థాన్‌లోని బర్మార్‌లో హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) పెట్రో కెమికల్ రిఫైనరీ త్వరలో వినియోగంలోకి రానుందని వెస్టా రామక ృష? గుప్తా వెల్లడించారు. బర్మార్ రిఫైనరీ ఏర్పాటు కోసం హెచ్‌పీసీఎల్ రూ.71,814 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

## నకిలీ ఐఏఎస్ అమృత రేఖ.. ప్రకాశం జిల్లాలో అరెస్ట్




## ఇక నా భవిష్యత్తు వ్యవసాయం: విజయసాయిరెడ్డి

వైసీపీ సీనియర్ నేత, జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన విజయసాయిరెడ్డి తన ట్వీట్ తో హాట్ టాపిక్ గా మారారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ఆయన చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు స ృష్టిస్తోంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... విజయసాయిరెడ్డి పార్టీ కోసం గళం విప్పిన సందరాలు అతి తక్కువ అని చెప్పాలి. విజయసాయి జగన్ కు దూరం జరుగుతున్నారని కొన్ని నెలలుగా ప్రచారం జరుగుతోంది. అది ఇవాళ నిజం అయింది.

కాగా, రాజకీయాల నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన విజయసాయి... తాను ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. ఇక తాను వ్యవసాయం చేసుకుంటూ బతుకుతానని వెల్లడించారు. "ఇక నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకు, పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను" అని విజయసాయిరెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసిన సూపరిండెంట్ ఇంజనీర్..

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 24 పల్లె వెలుగు**

నంద్యాల జిల్లా తెలుగు గంగ ప్రాజెక్టు సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ ఈ గా ఇటీవలే పదవి బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛన్ని అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని తెలుగు గంగ ఆయకట్టు రైతులకు సాగునీటి అవసరాలకు సంబంధించిన నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకొని రావాలని రైతులు మాత్రం ఎలాంటి ఇబ్బందులకు గురి కాకూడదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎస్. ఈ. శివ ప్రసాద్ రెడ్డి ని కోరారు. ఈయన వెంట డి ఈ శంకర్ రెడ్డి పాల్గొన్నారు



## దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై సీఎం చంద్రబాబు ఫోకస్

అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంత ృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు భేటీ

నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం.అనంతరం ముఖ్యమంత్రి.. మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివ ృద్ధిశాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్, పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీలనూ సీఎం కలిసే అవకాశం ఉంది.

## సురక్షిత హెల్మెట్ తప్పనిసరి..

**హెల్మెట్ తప్పనిసరి..లేకుంటే నో ఎంట్రీ..**
**ఫిబ్రవరి 1 నుండి ప్రభుత్వ ఉద్యోగులతో అమలు..**
**రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి..**
**జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్..**

**ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి 24పల్లె వెలుగు:**

జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు వాహనాలపై వచ్చే ఉద్యోగులు ఫిబ్రవరి 1 నుంచి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావల్సిందేనని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.పి. ఎస్. కిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి రహదారి భద్రతా, రోడ్డు భద్రతా వారోత్సవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ వాహన చోధకుల నిర్లక్ష్యం,ఇతర కారణంగా ప్రమాదాలతో వారి కుటుంబాలకు తీవ్ర మనోవేధనకు గురిచేస్తున్నారని దీనిని ద ృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రతా నియమాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇప్పటికే ఈవిషయంపై అన్నిస్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. హెల్మెట్ ధారణపై మరింత విస్త ృత చర్యల్లోభాగంగా తొలిగా ప్రభుత్వ



కార్యాలయాలకు వాహనాలపై వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలనే నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమలు అమలు చేయాలన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గుడ్ సమ్మరిన్ పై ప్రతిఒక్కరిలో అవగాహన కలిగించాలన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన వారిని సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణ రక్షణకు దోహదపడిన గుడ్ సమరిటన్ ను సత్కరించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తొలిగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒకరిని సత్కరించడం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరి అని లేదంటే ఎంట్రీ నిషిద్ధం అనే అంశాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, విద్యా సంస్థల్లో ఖచ్చితంగా అమలుచేసి మిగిలిన ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కొంతమంది డ్రైవర్ల అర్.టి సి బస్సులను అతివేగంగా నడుపుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో ఇన్ ఛార్జి ఉప రవాణా కమీషనరు కె.ఎస్.ఎం.వి. క ృషా?రావు, జంగారెడ్డిగూడెం ఆర్టివో మహ్మద్ మదాని, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్, మున్సిపల్ కమీషనరు ఎ. భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా. మాలిని, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ బి శేఖర్, ఎండి విఠల్, ఆజ్మీరాబద్దు, జి. స్వామి, కళ్యాణి , నరేంద్రబాబు, పలువురు ఎన్ హెచ్ అధికారులు, పోలీస్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి నారా లోకేష్

తాము కలసిన పారిశ్రామికవేత్తలందరినీ మంగళగిరి చేనేత శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటారు. తాను ఎక్కడఉన్నా తమ మనసు మంగళగిరిలోనే ఉంటుందని చెప్పే మంత్రి లోకేష్ మాటల్లోనే కాకుండా చేనేతలపై తన మమకారాన్ని చేతల్లో చూపించారు. దావోస్ వెళ్లే ముందు మంగళగిరి చేనేత శాలువాలను ప్రత్యేకంగా ఆర్డర్ చేసి సిద్ధంచేసుకొని వెళ్లారు.

## అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ

ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరాతి నిర్మాణం పునఃప్రారంభమయింది. రాజధాని నిర్మాణం పనులను పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తాజాగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. న్యాయపరమైన ఇబ్బందుల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమయిందని తెలిపారు. మంత్రి నారాయణ ఈరోజు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లను పిలిచామని నారాయణ తెలిపారు. అమరావతిని ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల నిర్మాణానికి నార్మన్ ఫోస్టర్ చేత డిజైన్ చేయించామని వెల్లడించారు. 2019కి ముందే టీడీపీ హయాంలో జడ్జ్ లు, అధికారులు, ఉద్యోగుల కోసం మొత్తం 4,053 ఫ్లాట్ లతో అపార్ట్ మెంట్ల పనులు ప్రారంభించామని తెలిపారు. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తామని... సమావేశాలు లేని రోజుల్లో దాన్ని టూరిజం స్పాట్ గా మార్చేలా డిజైన్లు రూపొందించామని చెప్పారు. తాగునీటి పైపులు, విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు అండర్ గ్రౌండ్ లో ఉండేలా చేస్తున్నామని తెలిపారు.

## ఏపీ చీఫ్ సెక్రటరీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకుడు రాము యాదవ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 24 పల్లె వెలుగు**

వెలగపూడి లోని చీఫ్ సెక్రటరీ కార్యాలయంలో ఏపీ చీఫ్ సెక్రటరీ విజయ్ ఆనంద్ ను నంద్యాల పార్లమెంటరీ టీడీపీ నాయకుడు పసల రాము యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఆయనకు రాము యాదవ్ దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్ పసల భారతి యాదవ్ పాల్గొన్నారు. తనను కలిసిన రాము యాదవ్ దంపతులకు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రేమ కలిసిన సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ జి టైటస్ బాబు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 24 పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ పట్టణంలోని సీఐ చర్చికి నూతనంగా నియామకమైన పాస్టర్ రెవరెండ్ జి టైటస్ బాబు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు సీమ రెడ్డమ్మ అనే చిత్రపటాన్ని పాస్టర్ టైసన్ అందజేశారు ఎమ్మెల్యే వారికి ధన్యవాదాలు తెలిపారు మేసా దేవదానం తదితరులు పాల్గొన్నారు

## సచివాలయాల తనిఖీ...

**వెలుగోడు జనవరి 24పల్లె వెలుగు**

వెలుగోడు పట్టణంలోని 1, 2 మరియు 5 సచివాలయాలను ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తనిఖీ చేసి ప్రభుత్వ సర్వేలన్నిటిని త్వరగా పూర్తి చేయాలని, బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా నమోదు చేయవలసిందిగా సూచనలను జారీ చేయడం జరిగినది. అలాగే స్థానిక చెంచు కాలనీలో జరుగుతున్న ఆధార్ నమోదు కార్యక్రమంను ఎంపీడీవో పర్యవేక్షించడం జరిగినది. అదేవిధంగా గండిపేట ప్రాథమిక పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకంను తనిఖీ చేయడం జరిగినది. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు





## ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్

అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 100కు పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేసిన డొనాల్డ్ ట్రంప్ తన నాలుగేళ్ల పాలన ఎలా ఉండబోతోందో స్పష్టంగా వెల్లడించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిపై ఉక్కుపాదం మోపుతామనేది ఆయన ఆర్డర్లలో ఒకటి. దానికి తగినట్టుగానే ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వందల మందిని అమెరికా నుంచి డిపోర్ట్ చేశారు. ఈ విషయాన్ని వైట్ హౌస్ మీడియా సెక్రటరీ కరోలిన్ లెవిట్ వెల్లడించారు. ట్రంప్ బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు 538 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతా లైంగిక నేరాలు, మాదకద్రవ్యాల రవాణా, ఉగ్రవాదం తదితర కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ట్రంప్ ప్రసంగిస్తూ... గత నాలుగేళ్లలో (బైడెన్ ప్రభుత్వంలో) అక్రమ వలసదారులు పోటెత్తారని చెప్పారు. లక్షలాది మంది సరైన పత్రాలు లేకుండానే దేశంలోకి చొరబడ్డారని తెలిపారు. వీరంతా దేశ భద్రతకు, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారని చెప్పారు. వలసదారుల కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హెూటల్లో భోజనం చేస్తున్న వృద్ధుడు.

హెూటల్ యజమాని విస్తరి వేసి అన్నం వడ్డించడానికి వంగినప్పుడు ఆ వ్యక్తి అడిగాడు.....భోజనానికి ఎంత తీసుకుంటారు.... యజమాని చెప్పాడు.చేపల పులుసుతో అయితే 50 రూపాయలు, అవి లేకుండా అయితే 20 రూపాయలు. ఆవ్యక్తి తన చిరిగిన చొక్కా జేబులోనుండి నలిగి ముడతలు పడిన 10 రూపాయల నోటు తీసి యజమాని వైపు చెయ్యి చాచాడు. నాచేతిలో ఈవే ఉన్నాయి. వీటికి ఎంతవస్తే అంతే పెట్టండిచాలు. ఉత్తి అన్నమైనా ఫరవాలేదు.

కాస్త ఆకలి తీరితే చాలు.

**నిన్నటి నుండి ఏమీ తినలేదు.**

ఆమాట చెప్పడానికి ఆయన మాటలు తడబడుతున్నాయి. గొంతు వణుకుతోంది. హెూటల్ యజమాని చేపల పులుసు తప్పించి అన్నీ ఆయన విస్తరిలో వడ్డించాడు. నేను ఆయన భోజనం చేయడాన్ని చూస్తు నిలబడ్డాను. ఆయన కంటినుంచి కన్నీళ్లు సన్నగా జారుతున్నాయి.వాటిని తుడుచుకుంటూ చిన్న పిల్లడిలా నెమ్మదిగా భోజనం చేస్తున్న ఆయన్ని, ప్రక్కన కూర్చున్నవ్యక్తి అడిగాడు

మీరెందుకు ఇలా కన్నీరు పెడుతున్నారో తెలుసు కోవచ్చా...? ఆయన ఆమాట అడిగిన వ్యక్తివైపు చూసి కళ్ళు వొత్తుకుంటు ఇలాచెప్పారు.

నా గతజీవితం గుర్తుకువచ్చి కన్నీళ్ళు వచ్చాయి. నాకు ముగ్గురు పిల్లలు ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి ముగ్గురికి మంచి ఉద్యోగాలు ఉన్నాయి. నేను కూడపెట్టిన ప్రతీ పైసా వాళ్ళ ఉన్నతి కోసమే ఖర్చుపెట్టాను. దానికోసం నేను నాయవ్వనాన్ని, 28 సంవత్సరాల సంసారిక జీవితాన్ని కోల్పోయి ప్రవాస జీవితం గడిపాను. అన్నింటికి నావెన్నుముకై నిలచిన నా భార్య నన్ను ఒంటరివాడినిచేసి ముందే వెళ్లి పోయింది. ఆస్తి పంపకాలు చేయడం మొదలు పెట్టినప్పటి నుండి నాకొడుకులు, కొడళ్లు నన్ను దూరం పెట్టడం మొదలు పెట్టారు. వాళ్లకు నేను భారమవ్వడం మొదలైనాను.ఎంత ఒదిగి ఉంటున్నా నన్ను వాళ్ళు అంత దూరం పెట్టనారంభించారు.

**నేను వృద్ధుణి? కదా.? కనీసం**

నా వయస్సు కైనా గౌరవం ఇవ్వచ్చుకదా....అదీ ..లేదు. వాళ్లందరు భోజనం చేసిన తరువాతనే నేను భోజనానికి వెళ్లే వాడిని, అయినా అప్పుడు కూడా తిట్లూ, చీత్కారాలు తప్పేవి కావు, భోజనం కన్నీళ్లతో తడిసి ఉప్పగా అయ్యేది, మనవలు కూడా నాతో మాట్లాడేవాళ్ళు కాదు. వాళ్ళ అమ్మ, నాన్న చూస్తే తిడతారనే భయంతో.

ఎప్పుడు ఒకటే సతాయింపు ఎక్కడికైనా పొయి బ్రతక వచ్చుకదా, అని.. పగలనక, రాత్రనక, చెమటోడ్చి కష్టపడి, కంటినిండా నిద్ర పోకుండా, కడుపునిండా తినకుండా ఆమె, నేను కూడబెట్టిన డబ్బుతో ఒకొక్క ఇటుక పేర్చి కట్టిన ఈఇల్లు...., ఆమె జ్ఞాపకాలు, చివరి క్షణాలలో ఆవిడను పడుకోబెట్టిన ఈ ఇల్లు విడచి వెళ్ళడానికి మనసు నామాట వినడం లేదు, అడుగు ముందుకు వేయనీయడం లేదు.

కానీ ఏం చేయను కోడలి బంగారం దొంగిలించాననే నెపంతో దొంగ అనే ముద్ర వేశారు. కొడుకు కోప్పడ్డాడు, ఇంకా నయం కొట్టలేదు, అదే నాఅద ృష్టం. ఇంకా అక్కడ నిలబడితే అదికూడా జరగవచ్చు. తండ్రిపై చేయి చేసుకున్న కొడుకు అనే అపవాదు వాడికి రాకూడదని, బయటకు వచ్చాను.నాకు చావంటే భయం లేదు, అయినా నేను బ్రతికి ఎవరికి ఉపయోగం, ఎవరికోసం బ్రతకాలి....? ఆయన భోజనం మధ్యలోనే లేచిపోయారు. తనవద్ద ఉన్న 10 రూపాయలు యజమాని ముందు



పెట్టారు.యజమాని వద్దు చేతిలో ఉండనివ్వండి అన్నాడు. ఎప్పుడైనా మీరు ఇక్కడకు రావచ్చు.మీకు భోజనం ఎప్పుడూ ఉంటుంది. ఐతే ఆవ్యక్తి 10 రూపాయలు అక్కడపెట్టి చెప్పాడు.

చాలా సంతోషం, మీ ఉపకారానికి....ఏమి అనుకోకండి... ఆత్మాభిమానం, నన్ను విడవటంలేదు. వస్తాను అంటూ ఆయన చిన్న మూటను తీసుకుని గమ్యం తెలియని బాటసారిలా.. వెళ్ళిపోయాడు. ఆవ్యక్తి నా మనసుకి చేసిన గాయం నేటికీ మానలేదు.

అందుకే అంటారు ప్రతీ పచ్చని ఆకు ఏదో ఒకరోజు పండు టాకు అవుతుందని

పండుటాకులాంటి ఆపెద్దలను పువ్వులలో పెట్టి చూసు కోవాలని, లేకుంటే మనకు అటువంటి ఒకరోజు వస్తుందని ఎవరు చింతించడం లేదు..???

ఎవరైనా ఒక్కళ్ళ మనసు మారినా..... చాలు.

మార్పు మననుండే ప్రారంభం కానీయండి.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు శాంతిరాం విద్యార్థి ఎంపిక



**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు** నంద్యాల నెరవాడ సమీపంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపల్ డా. యం.వి. సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందరరేగా ఎంపికైన క్రీడాకారిణి వెంకట వైష?వి మొదటి సం. ఈసీఈ విభాగానికి చెందిన క్రీడాకారిని ఈ నెల 25 నుండి 27 వరకు అనకాపల్లి విశాఖపట్నం లో జరిగే సీనియర్ రాష్ట్ర సాయి కబడ్డీ పోటీలలో పాల్కొంటుందని తెలిపారు. ఎంపికైన క్రీడాకారిసిన కళాశాల యం.డి. శివరాం అభినందించారు. విద్యార్థిని అధ్యాపక బృందం అభినందించారు. విభాగాధి పతి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం

**-బాలికల ఆత్మ గౌరవంపై వక్తృత్వపు పోటీలు**

**-అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్న బాలికలు**




**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 .పల్లె వెలుగు :**ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రామక ృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, నంద్యాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు,రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య ,నంద్యాల ఐఎంఏ పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి,ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద,డాక్టర్ సుసుమ,విజయ్ కుమారి, రామక ృష? విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.జాతీయ బాలిక దినోత్సవం సందరరేగా బాలికల ఆత్మగౌరవంపై ఆంగ్లంలో, తెలుగులో నిర్వహించిన వక్త ృత్వపు పోటీలలో నంద్యాల పట్టణం, పరిసర ప్రాంతాల నుండి 170 మంది హై స్కూల్ బాలికలు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న బాలికలు అందరికీ ప్రశంస పత్రాలు అందజేశారు. వక్త ృత్వ పోటీల న్యాయ నిరే?తలుగా నరేష్ బాబు, శేష ఫణి ,నరేంద్ర ,ప్రేమ్ కుమార్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మహిళా వైద్యులు అరిఫా భాను, నాగరేఖ, పెసల సునీత, రాధిక, శిల్పా,ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, కోశాధికారి సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం ప్రతినిధి జనవరి 24,పల్లె వెలుగు** మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వారి మాత ృమూర్తితో కలిసి మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. తొలుత ఆలయ అర్చకులు పూర?కుంభంతో స్వాగతం పలకగా, ఆలయ కార్య నిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ అంతరాలయానికి తోడ్కొని వెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ ఆశీర్వచనం మండపం నందు జిల్లా కలెక్టర్ ను ఆశీనులను చేసి వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ కార్యనిర్వహణాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందరరేగా జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నిత్యాన్నదానానికి రూ.25 వేలు అందించిన కలెక్టర్ చదలవాడ నాగరాణిలి

శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రూ.25 వేలు అందించారని ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ని సత్కరించారు.





## ఓటు విలువ తెలుసుకో.. భవితను మలుచుకో

**కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**నగరపాలక కార్యాలయంలో సిబ్బందిచే ఓటర్ల ప్రతిజ్ఞ**



**కర్నూలు పల్లె వెలుగు ...** ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, శుక్రవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సిబ్బందిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందరరేగా ఆయన కమిషనర్ మాట్లాడుతూ ఓటరే ప్రజాస్వామ్య శక్తి అని, దేశ భవిష్యత్తును నిర?యించేది ఓటు మాత్రమేనన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు కలిగిన ప్రతి ఒక్కరు ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మంచి సమాజ స్థాపనకు ఓటే కీలకమన్నారు. ఆలోచించి ఓటు వేయాలని, ఓటింగ్లో పాల్గొనకపోతే దేశ భవిష్యత్తుకు నష్టం తెచ్చేవారవుతారన్నారు. ఎటువంటి ప్రలోభాలకు పాల్పడకుండా సరైన నాయకుడ్ని ఎన్నుకోవడంలో యువకులు ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్వో, తహసిల్దార్ ఇ.వెంకటలక్ష్మి, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు ఏ.వి. రమేష్ బాబు, మంజూర్ బాష, రామక్రిష?, స్వర?లత, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఏజాస్

**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలో మాజీ ఆర్మీ దవలత్ ఖాన్ మ ృతి చెందిన విషయం అందరికి తెలిసిందే ఆ విషయం పై రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి స్పందించి వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చినందుకు మంత్రి కి రాహుల్ ఏడ్యూకెషనల్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఏజాస్ క ృతజ్ఞతలు తెలిపారు.



# కర్నూలు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ లో జనిత మోన్ స్కిల్ (సిమ్యులేషన్) ల్యాబ్ ప్రారంభం





## ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో జనిత మోన్ స్కిల్ (సిమ్యులేషన్) ల్యాబ్ ను ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య అతిధులు డా.చిట్టి నరసమ్మ, %కూ౨౨×.ఐవీజు డ% ప్రిన్సిపాల్, మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,గారి చేతుల మీదగా ల్యాబ్ ను ప్రారంభించారు.లి

%ఖవీజ%

ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ,

ప్రతిష్టాత్మకమైన జనత స్కిల్ ల్యాబ్ స్టూడెంట్స్ నాలెడ్జ్ యాడ్ స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఈ స్కిల్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

నర్సింగ్ విద్యార్థులు నిజ సమయంలో చూడగలిగే వ్యాధిలక్షా?లను, మరియు పరిస్థితులను తెలుసుకోవడానికి ఈ ఆధునిక ప్రయోగశాల ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

ఆక్సిడెంట్ పేషంట్స్ మరియు డెలివరీ కు వచ్చే పేషెంట్లకు వైద్యం ఎలా అందించాలి అనేదానిపై బొమ్మల ప్రోగ్రామ్ ద్వారా నర్సింగ్ విద్యార్థులకు అవగాహన ఉండేందుకు అదునాదన బొమ్మల ల్యాబ్ ను ప్రారంభించారు అని అన్నారు.ఈ కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, %చీ%.మంజులా రాణి, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్, వి.ధనలక్ష్మి, నర్సింగ్ కళాశాల ట్యూటర్స్, శోభరాణి, శాంతి భవాని, మంజుల, సరళ కుమారి మరియు నర్సింగ్ విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

# ఏపీ వైసీపీ అధినేత జగన్ త్వరలో జిల్లాల్లో పర్యటించనున్నారు.



**జనవరి24(మంత్రాలయం పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఆయన కీలక నిర?యం తీసుకున్నారు. ఈ నెలాకరి నుంచి జగన్ కార్యకర్తలతో సమావేశాలకు నిర?యించారు. పార్లమెంటరి జిల్లాల వారిగా ప్రతిశ అసెంబ్లీ నియోజకవర్గంలో క్యాడర్ తో భేటీ కానున్నారు. ఇదే సమయంలో జిల్లా కమిటీలు, నియోజకవర్గ సమన్వయ కర్తల నియామకం పూర్తి చేయనున్నారు. క్యాడర్ తో ముందుగా సమావేశానికి వీలుగా ముందుగా రెండు జిల్లాల షెడ్యూల్ విడుదలపై కసరత్తు జరుగుతోంది.

# "ప్రజాస్వామ్యానికి పునాది - మీ ఓటు"







## అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ

**కర్నూలు పల్లె వెలుగు** ప్రజాస్వామ్యానికి పునాది లాంటిది ఓటు హక్కు అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %డ% కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాలలో జనవరి 25 "జాతీయ ఓటరు దినోత్సవం " ను పురస్కరించుకొని ఓటు హక్కు పై విద్యార్థులకి అవగాహన కలిగించడం జరింగింది. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పౌరులు అధిక సంఖ్యలో ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన వారు అవుతారని ఆమె అన్నారు.

విధిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా తమ పేరును నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటు అన్నది పౌరుల ప్రాథమిక బాధ్యతగా గుర్తు ఎరగాలన్నారు . ఎలాంటి ప్రభుత్వం ఉండాలి,ఎలాంటి నాయకులను ఎన్నుకోవాలి అన్నది ఓటరు యొక్క నిర?యం పై ఆధారపడి ఉంటుందని కావున తమ పాలకులు ఎలాంటి వారు కావాలో నిర?యించుకోవాల్సింది ప్రజలేనని తెలిపారు. కావున ఓటరు గా నమోదు చేయించుకోవడం, ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ఓటరుప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సోమశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క ృష?మోహన్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**కొత్తపల్లి: జనవరి 24 పల్లె వెలుగు** సమాజంలో ఆడపిల్లలకి బంగారు భవిష్యత్తు కల్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం ఘనంగా జాతీయ బాలికల దినోత్సవన్ని నిర్వహించారు అనంతరం పాఠశాల విద్యార్థులతో గాంధీ సర్కిల్ వరకు ర్యాలీగా నిర్వహించి బాలికలను కాపాడుకునే బాధ్యత మనందరికీ ఉందని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ సందరరేగా నాగేశ్వరమ్మ మాట్లాడుతూ బాలికలు సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిదని, లింగ వివక్షత లేకుండా ఆడపిల్లల్ని సమానంగా ఉన్నత చదువులు చదివించాలని, బాల్యవివాహాలు జరిపించకుండా ఆరోగ్యం, ఆహారం, భద్రత,వారికి కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికిస్కూల్ టీచర్లు సర్వాన్ ఖాన్, అజయ్, మక్బూల్, మహిళా సంరక్షణ కార్యదర్శి భారతీదేవి, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు, ర్యాలీ నిర్వహించడం జరిగింది, కొత్తపల్లి మండలంలో అన్ని గ్రామాలలో అంగన్వాడి కార్యకర్తలు జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమం అన్ని గ్రామాలలో నిర్వహించడం జరిగింది




# సైబర్ నేరాల అదుపునకు కఠిన చర్యలు తీసుకుంటాం..



## వైఎస్ఆర్ జిల్లా నూతన ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించిన ఈజి అశోక్ కుమార్

**కడప చీఫ్ బ్యూరో, జనవరి 24 : పల్లె వెలుగు** జిల్లాలో సైబర్ నేరాలను అదుపు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఈజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పి గా ఈజి అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీకి దేవుని కడప వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ సందరరేగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో హెూమ్ గార్డు స్థాయి నుండి జిల్లా ఎస్పి వరకూ సమష్టిగా క ృషి చేస్తామన్నారు. మహిళలు, చిన్నారులు పట్ల అఘా యిత్యాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటా మన్నారు. నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు జిల్లా ఎస్పి కార్యాలయానికి రావడానికి ఎలాంటి సంకోచానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహనా కల్పించడానికి మరింత క ృషి చేస్తామన్నారు. రూరల్ పోలీసింగ్ ను ప్రజలకు మరింత చేరువ చేస్తామ న్నారు. మేధావులు, మీడియా, ప్రజల భాగస్వామ్యంతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. తప్పు చేసిన వారికి, తప్పు చేయని వారికి మధ్య తేడా ఏమిటో తెలియచెప్పేలా పోలీసింగ్ అమలు చేస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్ కు అనుసంధానం చేయడమనే ఆలోచనను జిల్లాలో అమలు చేసేందుకు క ృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో కడప జిల్లా ఎస్పి గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపికి జిల్లా కలెక్టర్ క ృతజ్ఞతలు తెలిపారు. తన గురించి చెబుతూ... తాను జిల్లా ఎస్పీ స్థాయిలో నిలుచున్నానంటే.. తన తల్లిదండ్రులు సుబ్బయ్య, సవిత్రమ్మలు కల్పించిన విద్య అవకాశాలు, వారి ఆశీసులే అన్నారు. తన సొంత ఊరు అనంతపురం జిల్లా నార్పల అని, 2010 లో గ్రూప్ వన్ పరీక్ష ద్వారా డిఎస్పి గా పోలీసు శాఖలో అడుగుపెట్టిన తాను వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించడం జరిగిందన్నారు. 2014-17 మధ్య కాలంలో కడప సబ్-డివిజనల్ పోలీస్ అధికారిగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య ఉన్నారు

# జాతీయ బాలిక దినోత్సవం "

**కర్నూలు పల్లె వెలుగు** ఆడపిల్లను బ్రతకనిద్దాం" అని యస్సీ,యస్టీ,బిసి, మైనార్టీ మహిళ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అన్నారు. " జాతీయ బాలిక దినోత్సవం " సందరరేగా ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందరరేగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లి గరరేలోనే ఆడ శిశువు అని తెలిస్తే గరాన్నే తొలగిస్తున్నటువంటి ఈ పురుషాధిక్య సమాజంలో ఆడపిల్లను పుట్టనిద్దామని లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్లపై చర్యలు చేపట్టి సమాజంలో ఆడపిల్లను స్వేఛగా బ్రతకనిద్దామని ఆమె అన్నారు. అంతేగాక ఆడపిల్లలకు ఉచిత విద్యను, ఉచిత వైద్యాన్ని ప్రభుత్వం అందించి ఆడపిల్లల ఎదుగుదలకు క ృషిచేయాలని ఆమె కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ఆడ - మగ సమానము అనే జండర్ క్లాసులను నిర్వహించి ఇద్దరూ సమానం అన్న సందేశాన్ని చిన్నప్పటినుంచే పిల్లల్లో కలిగించాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా మరియు గుత్తి మండలం అధ్యక్షురాలు తాటికొండ సుంకమ్మ పాల్గొన్నారు.




## మహానందీశ్వర స్వామివారి మహాశివరాత్రి ఉత్సవాలు మహా వైభవంగా నిర్వహిస్తాం

**మహానంది జనవరి 24 పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను మహా వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మహానంది దేవస్థానం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 22వ తేదీన కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులను సాయంత్రం 4 గంటలకు నంద్యాలలో వెలసిన బ్రహ్మనందీశ్వర స్వామివార్లను మహాశివరాత్రి ఉత్సవాలకు పెద్దలుగా ఉండేందుకు ఆలయ అనవాయతీ ప్రకారం ఆహ్వానించేందుకు వెళ్ళుతారని తెలిపారు.23వ తేదీన నంద్యాల పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఉత్సవాలు జరుపుకుంటూ ఇరుదేవేరుల ఉత్సవ పల్లకీలు మహానంది క్షేత్రానికి చేరుతాయ న్నారు.మహానంది ఆలయంలో 24 తేదీ ఉదయం 8 గంటల నుంచి పూజా అధికారి కార్యక్రమాల అనం తరం సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణ కార్యక్ర మం ఉంటుందన్నారు. 25వ తేదీన సూర్యప్రభ వాహా నంపై, సాయంత్రం సింహ వాహనం గ్రామోత్సవం ఉంటుందన్నారు.26 న ఉదయం వావన వాహనం సాయంత్రం నంది వాహనంపై గ్రామోత్సవం ఉంటుందన్నారు. 28వ తేదీ ఉదయం అశ్వ వాహనంపైన,సాయంత్రం 4 గంటల నుంచి వేలాదిమంది భక్తజన సందోహం మధ్య రథోత్సవం ఉంటుందన్నారు. మార్చి 1వ తేదీన ఉదయం త్రిశూల స్నానం, ధ్వజ అవరోహణం, సాయంత్రం 6 గంటల నుంచి స్వామి అమ్మవార్లకు తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లువివరించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఈ వై.మధు,ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,వేదపండితులు రవిశంకర్ అవధాని,ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ,దేవ స్థానం అధికారులు పాల్గొన్నారు.



# ఆడపిల్లలు చదువుకున్నప్పుడే ధైర్యం వస్తుంది







## జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

**కడప చీఫ్ బ్యూరో జనవరి 24 పల్లె వెలుగు**

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, కడప ప్రాజెక్ట్ డైరెక్టర్, డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జనవరి 24 న జాతీయ బాలిక దినోత్సవం కలెక్టరేట్ సభ భవనం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి లిముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ అతిదిసింగ్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ రోహిణిపాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు విద్య యొక్క ప్రాధాన్యత ఎక్కువగా కలదు చదువుకుంటే అన్ని రంగాలలో కూడా ముందంజలో ఉంటారు పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రతి రంగంలో కూడా ఉన్నత స్థానంలో చాలామంది ఉన్నారు మనోధైర్యం ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు ఉదాహరణకు సునీత విలియమ్స్ అంతరిక్షంలో కూడా రాణిస్తున్నారు ఎన్నో ఇబ్బందులు ఉన్నా కూడా ధైర్యంతో అన్ని అవకాశాలు అందిపుచ్చుకొని ధైర్యంగా ఆత్మస్థైర్యం తో అంతరిక్షంలో ఉన్నారు. పురుషుల కన్నా స్త్రీలు ఎక్కువగా విద్యలో ముందంజలో ఉన్నారు ఆత్మ రక్షణకై కరాటే లాంటి విద్యలు కూడా నేర్చుకోవాలని తెలియజేశారు ఆడపిల్లలను రక్షించాలి ,ఆడపిల్లలను చదివించాలి ,లింగ వివక్షత చూపకూడదని,ప్రతి ఆడపిల్లకు సమాన హక్కు మరియు బాలిక సాధికారత వంటి విషయాలు తెలియజేశారు.

అదేవిధంగా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ మాట్లాడుతూ బాలికల యొక్క విద్య ఆరోగ్యం రక్షణ వంటి వాటిపై శ్రద్ధ వహించాలని బాలికలు ఆత్మస్థైర్యంతో మెలగాలని ఆడపిల్లలు చదువుకున్నప్పుడే ధైర్యం వస్తుందని, ఇలాంటి కార్యక్రమాలలో బాలురులను కూడా భాగస్వాములను చేయడం వల్ల బాలికల యొక్క ఔన్నత్యం తెలుస్తుందని తెలియజేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి మాట్లాడుతూ ఆడపిల్ల ఇంకను ఒంటరిగా బయటకు ధైర్యంగా బయటకు వెళ్లలేని పరిస్థితి ఇప్పటికీ ఉందని ఆడపిల్లల పట్ల తల్లిదండ్రులు వారికి ధైర్యం చెబుతూ పిల్లల పట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆడపిల్లలకి సెల్ఫ్ డిఫెన్స్ కొరకు ప్రత్యేకమైన నైపుణ్యాలు నేర్పించినప్పుడు తమకు తాము వారు రక్షించుకోబడతారని తెలియజేశారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిని డి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ మన మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రమాణ స్వీకారం చేసిన రోజును జాతీయ బాలిక దినోత్సవం గా జరుపుకుంటున్నాము ప్రతి బిడ్డ సూార్తేని తీసుకొని ఉన్నత పదవులను అధిరోహించాలని తెలిపారు ప్రభుత్వం ఆడపిల్లల భద్రతా మరియు సంరక్షణలో అనేక రకాలైన పథకాలు అమలులో తీసుకొని వచ్చింది వాటిని సద్వినియోగం చేసుకోవాలి మిషన్ వాత్సల్య ద్వారా పిల్లలకు ఆర్థిక భద్రత కలుగుతుంది ప్రతి గ్రామంలో కిశోర వికాసం గ్రూపులను ఏర్పాటు చేసి కోటి పిల్లలందరికీ అన్ని విషయాల పట్ల అవగాహన కలిగింపజేయాలని తెలియజేయడంతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు అవుతున్నటువంటి పథకాలు మరియు సేవలు గురించి తెలిపారు.



# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

## సీఐ వెంకట్రామిరెడ్డి



**ప్యాపిలి, జనవరి 24. పల్లె వెలుగు** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని సీఐ వెంకటరామిరెడ్డి వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించేందుకు సీఐ వెంకట్రామి రెడ్డి పోలీస్ సిబ్బంది తో కలిసి పట్టణం లో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు ప్రమాదాలు జరిగినపుడు హెల్మెట్ ధరించడం వలన ముఖ్యంగా తలకు ప్రమాదం తీవ్రత తక్కువగా ఉండి ప్రాణాలు కాపాడుకునేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనం వెనుక కూర్చొన్న వారు కూడా ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని,లేని పక్షంలో జరిమానాతో పాటు మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగల్స్ విధివిధానాలు, హెల్మెట్ ధరించకపోతే కలిగే నష్టాలపై అవగాహనా కల్పించారు. హెల్మెట్ పెట్టుకోకుండా వాహనాన్ని స్పీడ్‌గా నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్యాపిలి ఎస్సై మధుసూదన్, జలదుర్గం ఎస్ఐ నాగార్జున, రాచర్ల ఎస్ఐ లక్ష్మణరావు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో వలసలను నివారించండి




## -వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

## -గ్రామీణఉపాధి హామీ పనులలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు**):రాష్ట్రవ్యాప్తంగా. నంద్యాల జిల్లాలో గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున వ్యవసాయ కూలీలు పట్టణాలకు వలసలు పోతున్నారని దీని వెంటనే నివారించాలని. వారికి పని చూపేందుకు గ్రామీణ ఉపాధి పనులు చేపట్టి గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నంద్యాల జిల్లా సబ్ కలెక్టర్ విషు? చరణ్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో%ఎ% ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాధాకృష? సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే ప్రతాప్. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి. వై.ఉదయ్. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మనోజ్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కరీం. పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాధాకృష?. మాట్లాడుతూ నంద్యాల జిల్లా డోన్ ప్యాపిలి నందికొట్కూరు ఆత్మకూరు. నియోజకవర్గంలో పలు మండలాల గ్రామా ల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు లేకపోవడంతో గుంటూరు అలాంటి ఇతర ప్రాంతాలకు బతుకు జీవనం కోసం పిల్ల పాపలతో సహా వలసలకు వెళ్లడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు వలసలు నివారించే ప్రయత్నం చేసి వారికి ఉపాధి కల్పించేందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేసి వారికి రోజు వేతనం 700 రూపాయలు మంజూరు చేయడం వల్ల వలసలు ఆగుతాయని అన్నారు. ఆయన జాబ్ కార్డు తో నిమిత్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఉపాధి హామీలో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలని పెండింగ్ బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని ఉపాధి హామీల్లో రాజకీయ జోక్యాన్ని ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల ప్రమేయం నివారించి గ్రామాలు వదిలి వలస వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి పనులు కల్పించాలని చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పరిస్థితులు ఈ ఏర్పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు యువతి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు.వ్యవసాయానికి సాగునీరు అందిస్తే ఉపాది అవకాశాలు పుష్కలంగా పెరిగితాయని వలసల నివారణకు ఉపయోగప డుతుందని .ఉపాధి హామీ చట్టంలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.కూటమి ప్రభుత్వంలో అధికారంలో వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు .

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతం చేయడమే లక్ష్యం

## విద్యా శాఖ కమిషనర్ వి.విజయరామరాజు



**కర్నూలు, పల్లె వెలుగు** ...ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు పేర్కొన్నారు.. శుక్రవారం స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో పాఠశాల విద్య బలోపేతంపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖాధికారులు, ఎంఈఓలతో, సంబంధిత జిల్లా అధికారులతో రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ వర్క్ షాప్ నిర్వహించారు..ఈ సందరరేగా విద్యా శాఖ కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యా శాఖ కి సంబంధించి ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించిందన్నారు. అదే విధంగా 45 వేల ప్రభుత్వ పాఠశాలలకు గాను లక్షా 88 వేల టీచర్లు ఉన్నారని, 35 లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారన్నారు. పాఠశాల కేంద్రంగా అమలవుతున్న విద్యావిధానాలు క్షేత్రస్థాయిలో ఆచరణాత్మకంగా సతాలీతాలు సాధించాలన్నారు.. ప్రభుత్వ పాఠశాలలు ఏ విధంగా బలోపేతము చేయాలనే అంశం పై చర్చించడం జరిగిందన్నారు... ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల డేటా, ఆన్లైన్ లో ఉన్నటువంటి ఎన్రోల్మెంట్ డేటా ను ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు వెరిఫై చేసి కలెక్టర్ ద్వారా తమకు పంపించాలన్నారు..పాఠశాలల్లో చేపట్టాల్సిన మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందిస్తామని కమిషనర్ తెలిపారు..సమావేశంలో



కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, కర్నూలు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మండల స్పెషల్ అధికారులు, డీఈఓ శ్యామ్యూల్ పాల్, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు

## -పర్యావరణాన్ని పరిరక్షిస్తే ప్రపంచాన్ని రచించినట్లే

**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు**):మీ భవిష్యత్తు ఆరోగ్యంగా ఆనందంగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పర్యావరణ పరిరక్షణ కమిటీ నాయకులు యాగంటిశ్వరప్ప అన్నారు.భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రపంచంలోని అందరము ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ ప్రధమ ధ్యేయంగా ప్రతి ఒక్కరము కృషి చేయాలని, విద్యార్థి దశ నుండే మొక్కలు నాటడం సంరక్షించుకోవడం ప్రధాన లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని, ఇది కూడా ఒక రకంగా దేశ రక్షణలో దేశ అభివృద్ధిలో భాగమేనని జాతీయ పర్యావరణ పరిరక్షణ నాయకులు యాగంటిశ్వరప్ప నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక బొమ్మ సత్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల కళాశాల బాటనీ లెక్చరర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ మాట్లాడుతూ చక్కగా విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేసేలా వివరించిన యాగంటిస్వరప్ప కి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరిపట్ల మాట్లాడుతూ ప్రేమ కోసం చంపడాలు చావడాలు లాంటి వారి గురించి మాత్రమే కాకుండా మొక్కల మీద ప్రేమతో రాజులను ఎదిరించి చనిపోయిన వారి గురించి, మొక్కలు నాటడంలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన వారి గురించి కూడా తెలుసుకోవాలని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలలో భాగస్వాములు అవ్వాలని విద్యార్థులకు సూచించారు.యాగంటిస్వరప్ప మాట్లాడుతూ ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణలో మొట్టమొదటగా ప్రపంచంలోనే అత్యున్నత నోబుల్ అవార్డు పొందిన కెన్యా దేశస్థురాలు వంగరి మత్తయి గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అలాగే మన దేశంలోనే సుమారు 300 సంవత్సరాల క్రితం మొక్కలను కాపాడడానికి 333 మంది మహిళలు అమృత మాత




బిష్ణోయి నాయకత్వంలో ప్రాణాలు విడిచిన విషయాన్ని విద్యార్థులకు విశదీకరించరు.ఒక్కొక్క మొక్క నాటడం ద్వారా , దాన్ని పరిరక్షించుకోవడం ద్వారా, కొన్ని లక్షల రూపాయల విలువైన ఆరోగ్యకరమైన గాలి మనకు అందుతుందని, వాటిని సంరక్షించుకోకపోతే భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుందని , ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు





## డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి,

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు జిల్లా కర్నూలు మండలం వెంకయ్య పల్లె గ్రామ సమీపంలో ఉన్న పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల కె రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, ఆధ్వర్యంలో శుక్రవారం పుల్లయ్య కాలేజీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు విద్యార్థినులకు మరియు సిబ్బందికి, కాలేజ్ బస్ డ్రైవర్స్ మరియు క్లీనర్లు కు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా

రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీవో భరత్ చవాన్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్, లు మాట్లాడుతూ విద్యార్థులు బైక్ పోటీలు పెట్టుకొని అతివేగంతో ద్విచక్రనా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ప్రాణాలు కొలిపోయి, కొంతమంది కాళ్లు చేతులు విరిగి అంగవైకల్యంతో ఏ పనులు చేసుకోలేక ఇంట్లోనే ఉండిపోయి తల్లిదండ్రులకు ఎంతటి క్షోభ పెట్టినవారుగా ఉంటారు. విద్యార్థులు గమనించి మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు ఒక గొప్ప పొజిషన్లో ఉండి మంచి పేరు తీసుకురావాలని ట్రాఫిక్ సిఐ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన గూర్చి తెలియజేస్తూ ద్విచక్ర వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు ముఖ్యంగా వాహనాదారులు సెలోఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శశికుమార్ ఆర్టీవో భరత్ చావ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర కుమార్, నాగరాజా నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామాంజనేయులు ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, హెూంగార్డులు పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నంది బాలోత్సవం కార్యక్రమంలో

### -సత్తా చాటిన సత్యసాయి స్కూల్ విద్యార్థులు





**పల్లె వెలుగు ప్రతినిధి జనవరి 24:**-నంద్యాల పట్టణంలోని స్థానిక టౌన్ హాల్లో నంది విజ్ఞాన కేంద్ర ఆధార్వంలో నంది బాలోత్సవ ద్వితీయ పండుగ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యసాయి స్కూల్ విద్యార్థులు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జూనియర్ విచిత్ర వేషాధారణలో కే మోక్షిత్ ద్వితీయ బహుమతి జానపద గీతాలపనలో ఉషా అశ్విన్ అండ్ టీం ద్వితీయ బహుమతి మ్యాప్ పాయింట్ లక్ష్మీ ప్రణీత తృతీయ బహుమతి సైన్స్ ఎగ్జిబిషన్ విభాగం నందు ఎం అంజలి తృతీయ బహుమతి కథా రచన విభాగంలో ఏ దీపికా తృతీయ బహుమతి సాధించారు ఈ విభాగంలో విజేతలుగా సాధించినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి రామిరెడ్డి మరియు ఏవో బి మణికంఠ రెడ్డి విద్యార్థులకు మరియు విద్యార్థులకు విజేతలుగా నిలిపేందుకు కృషి చేసినటువంటి ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది

# 14 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు







## కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 310 మంది అభ్యర్థులు ఎంపిక.

**కర్నూలు పల్లె వెలుగు ..** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూ% రెండవ బెటాలియన్ లో 14 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు.

ఈ రోజు 600 మంది అభ్యర్దులను పిలిచారు. 484 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు.

వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 345 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 215 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 304 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 14 వ రోజు 310 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ గారితో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతి వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు :**నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతి వేడుకలు నంద్యాలలోని రావూస్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు అధ్యక్షత వహించగా , ఎన్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న , ఏపీ స్టూడెంట్స్ జేఏసీ అధ్యక్షులు పాపసాని వేణురెడ్డి , రావూస్ కళాశాల ఇంచార్జ్ రమణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు

రామినేని రాజునాయుడు , వేణురెడ్డి , నాగసారి సుంకన్నలు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈరోజు ఆ మహనీయుడికి వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మేరునగధీరుడిగా బాసిల్లారు నేతాజీ , తన అసమాన త్యాగాలతో ఆయన భావితరాలకు ఎల్లప్పటికీ ప్రేరణగా నిలుస్తారన్నారు. ఈ మహానుభావుడు లేకుంటే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదనీ , భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి, మరో ఛత్రపతిగా పేరొందిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి నేడన్నారు. ప్రతి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై , సమసమాజం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు.





# మంత్రి ఫరూక్ పై అసత్య ప్రచారం చేస్తే సహించే ప్రసక్తే లేదు

## -ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పై అసత్య ప్రచారం చేస్తే సహించే ప్రసక్తి లేదని నంద్యాల జిల్లా ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ముద్దం నాగ నవీన్ మాట్లాడుతూ గత రెండు రోజుల కిందట నందమూరి నగర్ వైఎస్ఆర్ నగర్ పర్యటనలో భాగంగా మంత్రి ఫరూక్ మాట్లాడిన మాటలను వక్రీకరించి లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా చెబుతూ సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టడం చాలా హేమమైన విషయం అన్నారు . అసలు అక్కడ ఏం జరిగిందో తెలియకుండా ఏం మాట్లాడాడో చెప్పకుండా కుల ప్రస్తావన తీసుకొని రావడం దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని .. కొందరు పేటీఎం బ్యాచులు కావాల్సినే మంత్రి ఫరూక్ గారి పేరును చెడు చేయాలని ఉద్దేశంతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పనిచేసేవారిని ఎలా అయితే మెచ్చుకుంటారో . పని చేయని వారిని పనిచేయలేదని చెబుతారు అన్నారు దీనికి కుల ముసుగు తొడిగి సోషల్ మీడియాలో కథనాలు పోస్ట్ చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని . ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

## ఆళ్లగడ్డలో సెపక్ తక్ర క్రీడల శిక్షణ శిబిరం

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 24 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ పాఠశాల మైదానంలోని కె.వి.కె ఇండోర్ స్టేడియంలో శుక్రవారం సాయంత్రం ఏపీ సెపక్తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజ్ఞా కళాశాల చైర్మన్ నరసింహారెడ్డి, అనంత కళాశాల చైర్మన్ రామ సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, తారీకు రాక దృఢత్వానికి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## రోడ్లకు , కాలువలకు , పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







నంద్యాల ప్రతినిధి. జనవరి 24 పల్లె వెలుగు ):నంద్యాల టౌన్ లో 35 వ వార్డు సలీం నగర్ ,14 వ వార్డు సరస్వతి నగర్ , 24 ,25 వార్డు నౌమాన్ నగర్, 27 వ ఏబీఎన్ చర్చ్ ఆర్చ్ దగ్గర నూతన సీసీ రోడ్లకు , డ్రైనేజీ కాలువలకు , మున్సిపాలిటీ వాటర్ పైప్ లైన్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు గత వైసిపి ప్రభుత్వం లో రోడ్లు కాలువలు మంచినీటి వసతి లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు . ఆ సమస్యలను గమనించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు . ఇచ్చిన హామీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ ని నవ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే దిశలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రోడ్లను , కాల్వలను , మున్సిపాలిటీ పైప్ లైన్ పనులను ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగానే నంద్యాలలో పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు . కుబ్రా మసీద్ కు శంకుస్థాపన చేసిన మంత్రి ఫరూక నంద్యాల స్థానిక 25వ వార్డు నందుగల కుబ్రా మసీద్ ను నూతన అంగులతో నిర్మించడానికి ప్రభుత్వం ఇటీవలే వారికి అమౌంట్ శాంక్షన్ చేయడం జరిగిందని దానికి సంబంధించి ఈరోజు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ చైర్పర్సన్ , మున్సిపల్ కమిషనర్ , కుబ్రా మసీద్ కమిటీ సభ్యులు మరియు టిడిపి వార్డు ఇంచార్జ్ లు , టిడిపి వార్డు అధ్యక్షులు , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం పై జిల్లా వ్యాప్తంగా అవగాహన



నంద్యాల క్రైమ్. జనవరి 24 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మోటర్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించడం వలన కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల కళ్ళలో దుమ్ము దులి పడకుండా రక్షణగా ఉండటమే కాకుండా అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మద్యం సేవించి గాని మరియు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదు.మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదాని ఎవరైనా పోలీసుల మాటలను వినకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేసినారు. కావున ప్రజలందరూ ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.



# ప్రతి ఒక్కరు రహదారుల భద్రతపై అవగాహన కలిగి ఉండాలి..







**వాహన చోదకులు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలతో కుటుంబాలకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని గుర్తుంచుకోవాలి..**

**సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేస్తుంటే ఫోను డిపాజిట్ చేసుకోవాలని డీటీవోకు సూచన...**

**హెల్మెట్, సీటు బెల్టు ప్రాణాపాయ స్థితి నుండి మీకు, మీ కుటుంబానికి రక్షణ కవచం...**

భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 24, పల్లె వెలుగు వాహన చోదకులు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలతో కుటుంబాలకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని, రహదారుల భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం స్థానిక పద్మభూషణ్ బివి రాజు కళాశాల ఆడిటోరియం నందు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రహదారుల భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచ అంచనాల ప్రకారం ప్రతి రెండు కుటుంబాల్లో ఒక కుటుంబంలోని ఒకరు ప్రమాదాలకు గురి కావడంతో కుటుంబ సభ్యులు, ఆప్తులు, మిత్రులుకు తీవ్ర బాధను కలుగ చేస్తున్నారన్నారు. వాహనాలు మానవాళి సౌకర్యార్థం ఏర్పాటు చేసుకున్న ఒక సాధారణంగా ఉందని, దానిని ప్రమాదహితంగా నిర్వహించాలన్నారు. ఎంతోమంది గొప్ప వ్యక్తులు రోడ్డు ప్రమాదాలు కారణంగా చనిపోయారని వారి పేర్లను నుదహరించి ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన గురించి కంటే నా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల గురించి ఎల్లప్పుడూ గుర్తుంచుకోని సరైన రహదారుల భద్రతతో వాహనాలను నడపాలన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో 194 మంది ప్రమాదాలు కారణంగా చనిపోయారని, సుమారు 500 మంది ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 11 వేలమంది చనిపోగా, 56 వేల మంది ప్రమాదాలకు గురయ్యారన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలను నడిపే వారిని గుర్తించి వారి ఫోను డిపాజిట్ చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిటిఓకి సూచించారు. 2001-2002 సంవత్సరంలో నేను కర్నూలు ఆర్డీవో గా పనిచేస్తున్న సందర్భంలో హైదరాబాదు వెళుతూ యాక్సిడెంట్ కు గురికావవడం జరిగిందని, రెండు రోజులు కొమలో వుండి జ్ఞప్తికి రావడం జరిగిందన్నారు, ఇలాగే మరికొన్ని ఉదాహరణలు చెబుతూ సమావేశానికి హాజరైన వాహన చోదకులకు అవగాహన కల్పించారు. రహదారుల భద్రతపై అవగాహనకు విషు? కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన స్కిప్టులను అభినందించారు.

“గుడ్ సమరిటన్ లా” పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.. జిల్లా కలెక్టర్

ప్రమాద సమయంలో ఏ వ్యక్తులైన పూర్తి స్వేఛతో సహాయం చేయవచ్చునని, వారి వివరాలను పోలీస్ సిబ్బందికి గాని, హాస్పిటల్స్ గాని తెలియజేయవలసిన అవసరం లేదన్నారు. హాస్పిటల్ కు తీసుకెళ్లిన సందర్భంలో హాస్పటల్ సిబ్బంది కూడా తీసుకువచ్చిన వారు వివరాలను అడగరాదని, వైద్యం నిరాకరిస్తే సంబంధిత యాజమాన్యంపై క్రిమినల్ చర్యలతో పాటు, లైసెన్సును కూడా రద్దు చేయడం జరుగుతుందని ఈ చట్టంలో ఉందన్నారు. అలాగే వైద్యం ఖర్చులు చెల్లిస్తేనే వైద్యాన్ని ప్రారంభిస్తామని కూడా ఆసుపత్రి వర్గాలు నిరాకరించరాదన్నారు. సహాయం చేసిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ గాని, క్రిమినల్ కేసులు గాని పెట్టరాదన్నారు. ప్రమాద సమయంలో భయపడకుండా సహాయాన్ని అందించాలని సూచించారు. జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లలు కుటుంబ సభ్యులను పెద్దమొత్తంలో అవగాహన కల్పించగలరనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ఆడపిల్లలను భాగస్వామ్యలను చేయడం జరిగిందని గుర్తించాలాన్నారు. అలాగే కళాశాల, పాఠశాలల వాహన చోదకులను కూడా అవగాహనకు ఆహ్వానించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రమాదాలు తగ్గాయని, ప్రమాదాల కారణంగా మరణాలు, క్షతగాత్రులు పెరిగారని తెలిపారు. హెల్మెట్ ధరించడం కారణంగా 60 నుండి 70 శాతం మరణాలను నిరోధించవచ్చున్నారు. హెల్మెట్ ధరించడం కూడా సరైన విధానంలో ధరించాలని, కింద కూడా తప్పక లాక్ చేయాలని సూచించారు. ఎదుటి వ్యక్తిని గమనిస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడం ఎంతో ముఖ్యమన్నారు. దూరం కన్నా ప్రాణం ముఖ్యమని, కొంతమంది అపసవ్య దిశలో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు రోల్ మోడల్ గా ఉండాలని, ఎవరు అపసవ్య దిశలో ప్రయాణించవద్దని సూచించారు. అలాగే ప్రధాన రహదారిని కలిపే లింకు రోడ్లు కూడలిలో కూడా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా మెదడుకు సంకేతాలు ఆలస్యంగా వెళ్ళటంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి వాహన లైసెన్సును జారీ చేయడం జరుగుతుందని, లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదన్నారు. ప్రమాదం జరిగిన ఒక గంటలోపు సమయాన్ని గోల్డెన్ హావర్ గా ప్రకటిస్తారని ఆ సమయంలో హాస్పిటల్ కి చేర్చగలిగితే ప్రాణాలను కాపాడగలిగినవారం అవుతామన్నారు. వాహన చోదకులు తరచూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని, బీపీ కారణంగా కిడ్నీ, కళ్ళు, గుండె జబ్బులకు కారణం అవుతాయన్నారు.

చివరిగా వైద్య పరీక్షలు నిర్వహించిన వాహన చోదకులకు కళ్ళజోళ్లను, రహదారు రహదారుల భద్రత అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో విషు? కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట రామరాజు, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ గిరీష్ కుమార్, జిల్లా రవాణా శాఖ ఎం వి ఐ లు సిహెచ్ వెంకటరమణ, కే ఎస్ ఎన్ ప్రసాద్, ఏ ఎం వి ఐ లు ఎం రల్లి కుమార్, ఎన్ ఎల్ ఎస్ లక్ష్మి, ఎస్ వి వి సత్యనారాయణ, ఏ ఎస్ పి తేజ, ఎన్ వై కే యువ వాలంటీర్ కె.రాజేష్, వివిధ కళాశాలల, పాఠశాలల వాహనల వాహన చోదకులు, వివిధ కళాశాలల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసన

**-ట్రాక్టర్ బైక్ ర్యాలీ ని జయప్రదం చేయండి**

**-కార్మిక, రైతు సంఘాల కమిటీ పిలుపు**



నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు ):కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను, కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకించాలని,కేంద్ర ప్రభుత్వం నూతనంగా జారీచేసిన వ్యవసాయ మార్కెట్ల జాతీయ విధాన చట్టం ప్రకారం మొత్తం విధానాలను వ్యవసాయాధారిత పరిశ్రమాధిపతులు, ఎగుమతి దిగుమతి దారులు, విదేశీ వ్యాపారులు రైతులు పంటలను స్వేఛగా కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం, ఎగుమతి చేసుకోవడానికి అనుకూలంగా మార్పులు చేసిందని రైతు కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు ఏ రాజశేఖర్, ఏ నాగరాజు, వి. యేసు రత్నం, తోట మద్దులు,వెన్న బాల వెంకట్, దర్శనం లక్ష్మణ్, శివ, సురేష్ పాల్గొన్నారు.అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల విధానమే లేదు. వ్యాపారులు ఇష్టారాజ్యం అవుతుంది. ధరలు పడిపోయినప్పుడు రైతులను ఆదుకొనుటకు మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీములు ఇకపై ఉండవు. ప్రభుత్వాల కొనుగోళ్లు ఉండవు, ఆహార భద్రత చట్టానికి తావు లేదు, ఇప్పటికే ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తుంది. విద్యుత్ సవరణ చట్టాన్ని యధాతథంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు పూనుకుంటుంది. నాలుగు లేబర్ కోడ్ల అమలుకు పూనుకుంటుంది. ఈ క్రింది సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ నూనెపల్లె ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగే సభలో కార్మికులు, రైతులు పాల్గొంటారని తెలిపారు.

## ఆడపిల్ల చదువు - అవనికి వెలుగు

### డాక్టర్ వాణిశ్రీ




ప్యాపిలి, జనవరి 24. పల్లె వెలుగు :ఆడపిల్లలు ఉన్నత విద్యను పొందితేనే హక్కులు, సమానత్వం సాధ్యమని ప్రభుత్వ వైద్యాధికారి వాణిశ్రీ అన్నారు.శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పిల్లలను తల్లిదండ్రులు తీర్చిదిద్దాలన్నారు.ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు. బాలికల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని,ముఖ్యంగా ఆడపిల్లలు కేవలం కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని, ఉన్నత విద్యావకాశాలను అందుపుచ్చుకుని ముందుకు వెళ్ళాలని, అలాగే ఎంచుకున్న లక్ష్యం ఉన్నతంగా ఉండాలని సూచించారు.అనంతరం బాలికల సంరక్షణకు పాటుపడతామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విద్యా బోధకుడు రాఘవేంద్ర గౌడ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లలను కాపాడుకుందాం



దొర్నిపాడు జనవరి 24 పల్లె వెలుగు సమాజంలో ఉన్న ఆడపిల్లలను కాపాడుకోవడం వారికి రక్షణ కల్పించడం మన బాధ్యత అని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకర ప్రభాకరమ్మ అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో అన్ని గ్రామాల అంగనవాడి కేంద్రాల సిబ్బంది జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బాలికలను కాపాడుకుందాం వారి కి రక్షణ కల్పించడం మనందరి బాధ్యతని ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలకు పాటల పోటీలు బాలవిహాలను గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో బాల బాలికలు అంగన్వాడి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# శ్రీశైలంలో మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన





## -కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు

శ్రీశైలం. జనవరి 24 .పల్లె వెలుగు శ్రీశైలంలో మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. శుక్రవారం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చేయబడుతున్న ఆయా ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.పాతాళగంగ, దేవస్థానం డార్మిటరీలు, కల్యాణకట్ట, శివదీక్షా శిబిరాలు, పలుచోట్ల గల శౌచాలయాలు, మల్లికార్జునసదన్ వసతి గృహం తదితర ప్రదేశాలను కార్యనిర్వహణాధికారివారు పరిశీలించడం జరిగింది.ఈ పరిశీలనలో భాగంగా ముందుగా పాతాళగంగ మెట్లమార్గాన్నంతా పరిశీలించారు. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారివారు పాతాళగంగమార్గములో మెట్లమార్గములో అవసరమైనచోట్ల మెట్లకు తగు మరమ్మతులు చేయాలన్నారు. ఉత్సవాల సమయములో ఈ మెట్లమార్గములో అదనపు లైటింగ్. ఏర్పాటు చేయాలన్నారు.

తరువాత పాతాళగంగలో బ్యారికేడింగ్, జల్లుస్నానాలు (షవర్బాత్), మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, శౌచాలయాలు మొదలైనవాటిని పరిశీలించారు. ఉత్సవాల సమయములో పాతాళగంగ స్నానఘట్టాల వద్ద, స్నానఘట్టాల పరిసరాలలో కూడా అవసరమైన అదనపు విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు.పాతాళగంగలో స్నానఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడింగు మరింత ధృడంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

పాతాళగంగ ఎగువభాగంలో జల్లుస్నానానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.ఉత్సవాల సమయములో రద్దీ ఎక్కువగా ఉంటున్న కారణంగా పాతాళగంగ వద్ద తగు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయమై పోలీస్ అధికారుల సమన్వయంతో ఆయా భద్రతా చర్యలు చేపట్టాలని భద్రదతావిభాగపు పర్యవేక్షకులను ఆదేశించారు.

పాతాళగంగ వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు.

పాతాళగంగలో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగిస్తుండాలన్నారు.

భక్తులకు అవగాహన కలిగేందుకు పాతాళగంగలో మరిన్ని హెచ్చరికబోర్డులు, సూచికబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

తరువాత పాతాళగంగమార్గంలోని దేవస్థానం డార్మిటరీలను పరిశీలిస్తూ అన్ని డార్మిటరీలలో విద్యుద్దీపాలు, ఫ్యాన్లు సజావుగా పనిచేసేవిధంగా పర్యవేక్షిస్తుండాలన్నారు. ఈ సందరరేగా డార్మిటరీల వద్ద ఏర్పాటు చేసిన శౌచాలయాలను పరిశీలించారు. అన్ని శౌచాలయాల వద్ద కూడా సజావుగా నీటిసరఫరా ఉండాలన్నారు. శౌచాలయాలన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రపరిచేవిధంగా తగు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు.దేవస్థానం డార్మిటరీ ప్రాంగణములో హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.





# కడప రవాణా శాఖలో కీచక అధికారిపై మంత్రి వేటు..!

### బాధిత మహిళలకు అండగా ఉంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ

### బాధితురాలికి ఫోన్ పరామర్శ - కుటుంబ సభ్యులకు అండ



విజయవాడ చీఫ్ బ్యూరో, జనవరి 24 :పల్లె వెలుగు నంది పత్రిక రవాణా శాఖలో మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉన్నతాధికారి తీరుపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. సదరు అధికారి దుష్ప్రవర్తనపై మీడియాలో వార్తలు రావడం దురదృష్టకరమని తెలుపుతూ.. ఈ సంఘటనను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికీ సరెండర్ చేశామన్నారు. ఒక సీనియర్ అధికారి ద్వారా తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి అందుకు కారకులైన ఉన్నత అధికారిపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇటువంటి దుష్ప్రవర్తనను ఉపేక్షించేది లేదని తెలిపారు.బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా ఎదురైతే వెంటనే నిరరేయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ ఒక్కరూ కూడా కిందిస్థాయి ఉద్యోగుల పట్ల మంచిగా మెలగాలని, రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు. బాధితురాలిని ఫోన్ పరామర్శించిన మంత్రి కడప జిల్లా రవాణా అధికారి నుండి లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. కుటుంబ సభ్యలతో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా కల్పించాలి

# ఆడపిల్లలను కాపాడుకుందాం



సిరివెళ్ల. జనవరి 24 :పల్లె వెలుగు సమాజంలో ఉన్న ఆడపిల్లలను కాపాడుకోవడం వారికి రక్షణ కల్పించడం మన బాధ్యత అని సచివాలయ మహిళా పోలీస్ ఆదిలక్ష్మి అన్నారు శుక్రవారం నాడు సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గల హైస్కూల్ నందు కోటపాడు, వీరారెడ్డి పల్లి గ్రామాల అంగన్వాడి కేంద్రాల సిబ్బంది జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బాలికలను కాపాడుకుందాం వారికి రక్షణ కల్పించడం మనందరి బాధ్యతని ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ బాలికలకు పాటల పోటీలు బాల్యవిహాలను గురించి, మరియు మన పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు అంగన్వాడి సిబ్బంది కళావతి, సునంద, శాంతి, ఆయాలు మహాలక్ష్మి, ఆదిలక్ష్మి శాంత కుమారి, మరియు స్కూల్ హెచ్ఎం మరియు సిబ్బందిప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిలో గీత కార్మికులకు 18 మద్యం షాపుల కేటాయింపు :కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 24,పల్లె వెలుగు

జిల్లాలోని గీత కార్మిక కులాల వారీగా 18 మద్యం షాపుల కేటాయింపుకు ప్రాంతాల ఎంపికను లాటరీ పద్ధతిలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆధ్వర్యంలో నిర?యించడం జరిగింది.

శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మిక కులాలకు మద్యం షాపులు కేటాయింపుకు ఏర్పాటుచేసిన లాటరీలో జిల్లా కలెక్టర్ పాల్గొని లాటరీ పద్ధతిలో టోకెన్ తీసి ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని గీత కార్మిక కులాలు అయినా శెట్టిబలిజకు -10, గౌడ కు -5, గౌడ్ కు -2, శ్రీశైన -1 మొత్తం 18 షాపులను కేటాయించడం జరిగింది. 18 యూనిట్లుగా పరిగణించి వాటిలో మున్సిపల్ ప్రాంతాలైన భీమవరం - శెట్టిబలిజ, తణుకు - శెట్టిబలిజ, తాడేపల్లిగూడెం - గౌడ, నరసాపురం - శెట్టిబలిజ, ఆకివీడు నగర పంచాయితీ - శెట్టిబలిజ, ఆకివీడు రూరల్ - గౌడ్, గణపవరం - గౌడ్, అత్తిలి - శ్రీశైన, ఇరగవరం - గౌడ, నరసాపురం రూరల్ - శెట్టిబలిజ, వీరవాసరం- గౌడ, ఆచంట - శెట్టిబలిజ, తాడేపల్లిగూడెం రూరల్ - గౌడ, మొగల్తూరు - శెట్టిబలిజ, పెనుగొండ - శెట్టిబలిజ, తాడేపల్లిగూడెం రూరల్ - శెట్టిబలిజ, తణుకు రూరల్ - శెట్టిబలిజ, పెనుమంట్ర - గౌడ, పోడూరు - శెట్టిబలిజ కులాలకు లాటరీ పద్ధతి ద్వారా రిజర్వ్ చేయడం జరిగింది. జనవరి 25వ తేదీ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, జనవరి 27 నుండి దరఖాస్తు, ఆన్లైన్, హైబ్రిడ్ విధానాలు ద్వారా రూ.2 లక్షలు దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుకు గడువు ఫిబ్రవరి 5 సాయంత్రం 5.00 గంటల వరకు నిర?యించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 6న దరఖాస్తుల పరిశీలన అనంతరం, ఫిబ్రవరి 7 ఉదయం 10.00 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా దరఖాస్తుదారులను ఎంపిక చేసి షాపులను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ కే ఎన్ వి ప్రభు కుమార్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కుమరేశ్వరన్, జిల్లా బిసి వెలోరే అధికారి గణపతి రావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, ఎక్సైజ్ సిఐలు కే ఎస్ వి కళ్యాణ్ చక్రవర్తి, కే బలరాం రాజు, మాదాల శ్రీనివాసరావు, మర్రి శ్రీనివాసరావు, మణికంఠ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, ఎస్ రాంబాబు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, శెట్టి బలిజ సంఘం సభ్యులు వెంకట రాధాక ృష?, వెంకటేశ్వరరావు, గీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్ ధరించడం పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పోలీస్ అధికారులు

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా %ఖూూ% గారి ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా సిరివెళ్ళ పోలీసు స్టేషన్ పరిధిలో శిరివేళ్ళ %బా×% మరియు సిరువెళ్ల సిఐ గారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మోటర్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించడం వలన కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల కళ్ళలో దుమ్ము దులి పడకుండా రక్షణగా ఉండటమే కాకుండా అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మద్యం సేవించి గాని మరియు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదు. మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదాని ఎవరైనా పోలీసుల మాటలను వినకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేసినారు. కావున ప్రజలందరూ ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని వారువిజ్ఞప్తి చేయడం జరిగింది.



# బాలికల బంగారు భవిష్యత్తు కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉంది :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు

**భీమవరం: చీప్ బ్యూరో జనవరి 24, పల్లె వెలుగు**

బాలికల బంగారు భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తును కాపాడవలసి బాధ్యత మనందరి పైన ఉందని, బాలికల భద్రత, ఆరోగ్యం, విద్యపై అందరూ బాధ్యతగా మెలగాలన్నారు. బాలికలు అందరూ బడిలో ఉండి చదువుకోవడం ద్వారా సమాజం ప్రగతి పదంలో నడుస్తుంది అన్నారు. నేటి బాలలే రేపటి భవిష్యత్తు నిర్దేశకులు అన్నారు. వారి బాధ్యత తల్లిదండ్రులదే కాకుండా విద్యను బోధించే అధ్యాపకులతో సహా అందరూ బాలబాలికల భద్రత ఆరోగ్యం విద్యపై శ్రద్ధ చూపాలని కోరారు. బాలికలను హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అట్టి వారు ఎవరైనా ఉంటే డయల్ 100 పోలీస్ శాఖ, 1098 చైల్డ్



హెల్ప్ లైన్, ఎమర్జెన్సీ 112 నెంబర్లకు డయల్ చేసి కాపాడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.గోడ పత్రిక ఆవిష్కరణలో ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుజాత రాణి, డి. ఇ. ఓ. ఇ.నారాయణ, డి. సీ. పి. ఓ. ఆర్.రాజేష్, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ. ఆర్.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లలను రక్షిద్దాం సృష్టిని కాపాడుదాం



**డోన్, జనవరి 24.పల్లె వెలుగు** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో స్థానిక బాలికల పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాట్లాడుతూ బాలికలకు పౌష్టికాహారం, విద్య ,వైద్యం అందించడం, అందుకోసం తగిన సౌకర్యాలను కల్పించడం, అంతేకాకుండా బాల్య వివాహాలు ,వరకట్నం లాంటి దురాచారాలను నివారించడం, వారిలో చైతన్యం కల్పించడం లాంటి కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క ృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఆడపిల్ల స్వేఛగా బతకాలి.. ఎదగాలి..



## జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా..

## స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు

## ఆడపిల్ల ఇంటికి వెలుగు..

## విద్య, ఆరోగ్య రంగాల్లో బాలికలు మరింత చురుకుగా ఉండేలా చూడటం,

**పాములపాడు జనవరి 24 పల్లె వెలుగు**

పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్త్రీ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాధా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2008 నుంచి జనవరి 24ను ' (జాతీయ బాలికల దినోత్సవం)గా ప్రకటించింది. దీని ముఖ్య ఉద్దేశం ఆడపిల్లల్లో సామాజిక అవగాహన పెంచి పీడన నుంచి విముక్తి కలిగించడం. అంతేగాక విద్య, ఆరోగ్య రంగాల్లో బాలికలు మరింత చురుకుగా ఉండేలా చూడటం. ఇప్పటికే ఎన్నో రంగాల్లో మహిళలు విజయాలు సాధిస్తున్నా.. ఇంకా ఎక్కడో తాము వెనుకబడుతున్నాం అనే భావనలోనే ఉన్నారు. ఒకప్పుడు ఇంట్లో ఆడపిల్ల పుడితే ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని ఆనందించేవారు. కానీ ఆ తర్వాత మారిన సామాజిక పరిస్థితుల కారణంగా అమ్మాయి పుడితే అమ్మో ఆడపిల్లా! అనే స్థితికి దిగజారారు. ప్రస్తుత సమాజంలో కొంతమంది జండర్ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడపిల్ల అని తెలియగానే కడుపులోనే కడతేర్చే ప్రయత్నాలు మొదలవుతున్నాయి. ఇంక ఆడపిల్లలకు అడుగడుగునా ఆంక్షలు విధిస్తున్నారు. వీటన్నింటిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం 'జాతీయ బాలిక అభివ ృద్ధి మిషన్' కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.

**మహిళా పోలీస్ లక్ష్మీకాంతమ్మ :**



గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆడపిల్లల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారించిందని. దీనిలో భాగంగా సమాజంలో బాలికల సంరక్షణ పట్ల, బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, పోషకాహారం, సామాజిక ఎదుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ ఏటా జనవరి 24ను 'జాతీయ బాలిక దినోత్సవం'గా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

స్త్రీ లేకపోతే స ృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు స ృష్టే లేదు. అందువల్ల ఆడ పిల్లలను రక్షించుకుందా.. అమ్మాయిలను ఆదరిద్దాం.. స ృష్టిని కాపాడుకుందాం. అమ్మగా, సోదరిగా, భార్యగా, భవిష్యత్ తరాల కోసం.. ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. మనదేశంలో దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అదుతేమైన పరిపాలన చేశారు. మరెందరో మగువలు ముఖ్యమంత్రులుగా తమ సత్తా చాటారు. తెలంగాణ రాష్ట్రంలో బీద కుటుంబం నుంచి వచ్చిన గిరిజన బాలిక మాలవత్ పూర? ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కి తెలంగాణ ఘనతను ప్రపంచానికి చాటింది. క్రీడారంగంలో సానియామీర్జా, సైనా నెహ్వాల్, పీవీ సింధు ఎన్నో అదుతేలు స ృష్టించారు. ఇలా ఎందరో మహిళలు వివిధ రంగాల్లో తమ ప్రతిభతో విజయపథంలో దూసుకుపోతున్నారు. ప్రస్తుత గ్లోబలైజేషన్ నేపథ్యంలో సమాజంలో కొంత మార్పు వచ్చినప్పటికీ ఇంకా దేశంలో ఎక్కడో ఒకచోట నిత్యం ఆడపిల్లలపై అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.

**అంగన్వాడి సహాయకురాలు లక్ష్మీదేవి :**

రుద్రవరం గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాలంలో ఆడపిల్లకు పుట్టుకతోనే వివక్ష, పెంపకంలో వివక్ష, చదువుల్లో, ఉద్యోగ అవకాశాల్లో వివక్ష.. అంతేగాక వివాహ సమయంలో వివక్ష అడుగడుగునా ఎదురవుతోంది. అసలు బాలికలంటేనే భారంగా భావిస్తున్నారు చాలా మంది తల్లిదండ్రులు. కొన్ని కార్పొరేటు ఆస్పత్రులు డబ్బులకు ఆశపడి జండర్ పరీక్షలు చేసి ఆడపల్లలు పుట్టకుండా పరోక్షంగా సహాయపడుతున్నాయి. ఇది చాలా దురద ృష్టకరం, అమానవీయం. ముఖ్యంగా విద్యారంగంలో పట్టణ ప్రాంతాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో బాలికల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉంది. వారిని అబ్బాయిలతో సమానంగా చదివించడం లేదు.

**తగినంత స్వేఛను ఇవ్వాలి :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న వివిధ రకాల వివక్షలను నిర్మూలించడానికి, ఆడపిల్లలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సుకన్య సంవ ృద్ధి యోజన ,బాలిక సంవ ృద్ధి యోజన(బీఎస్వీ) ద్వారా ఆర్థికంగా చేయూత నివ్వడం, 'బేటీ బచావో బేటీ పడావో' పథకం ద్వారా బాలికలను రక్షించడం %--% బాలికలను విద్యావంతులను చేయడానికి ప్రయత్నాలు చేస్తోంది అని ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందాలంటే ఆయా రంగాల్లో వారికి తగినంత స్వేఛనే ఇస్తూ, ఆడపిల్ల అనగానే భారంగా భావించే సంకుచిత ధోరణి నుంచి మారాలి. మాకు ఆడపిల్లే కావాలి అనే స్థాయికి సమాజం ఎదగాలని అన్నారు. ఈ కాకాలంలో పుట్టకముందే జండర్ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తేలిస్తే కడుపులోనే కడతేర్చే వాళ్లు, ఆడపిల్ల పుట్టిన తర్వాత పీకనొక్కి చంపేసే వాళ్లు ఉన్న సమాజం మనది. ఇప్పటికే ఎన్నో రంగాల్లో మహిళలు విజయం సాధిస్తున్నా.. ఇప్పటికీ ఎక్కడో ఒక చోట ఇలాంటి సంఘటనలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఆడపిల్ల స్వేఛగా బతకాలి.. ఎదగాలి.. అన్న కాన్సెప్ట్క ప్రతి ఒక్కరూ విలువ ఇచ్చే వరకూ ఆడబిడ్డల బతుకులు ఆగం అవుతూనే ఉంటాయి. ఇప్పటివరకూ వచ్చిన మార్పు సరిపోదు! ఆడవారికి మరింత స్వేఛ, ధైర్యం, సపోర్ట్ ఇవ్వాల్సి ఉంది. సమస్యల్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అటు ప్రభుత్వాలు, ఇటు తల్లిదండ్రులే కాదు సొసైటీ కూడా వారికి అండగా నిలవాలి. ప్రతి ఆడబిడ్డనీ తమ ఇంటి బిడ్డలా చూసుకున్నప్పుడే వారు అన్ని రంగాల్లోనూ మరింతగా రాణించగలుగుతారు. భయం లేకుండా బతకగలుగుతారు. సమాజంలో వాళ్లు కోరుకున్న స్థాయికి ఎదగ గలుగుతారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాధా , శ్వేత ,మహిళా పోలీస్ లక్ష్మీకాంతమ్మ , అంగన్వాడీ సహాయకూరలు లక్ష్మీదేవి , సరోజ , తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సాధికారత కోసం కృషి చేద్దాం

**మహానంది జనవరి 24 పల్లె వెలుగు**

ప్రకాశవంతమైన భవిష్యత్తు,బాలికల సాధికారత కోసం క ృషి చేద్దామని ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విద్య,ఆరోగ్యం సమాజంలో బాలికల సాధికారతపై అవగాహన కల్పించారు.ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండేలా వారి తల్లిదండ్రులు బాలికలను ప్రోత్సహించాలన్నారు.బాల్య వివాహాలను అరికట్టాలన్నారు.బాల్య వివాహాలు,తదనంతరం జరిగే పరిమాణాలపై విద్యార్థులకు వివరించారు.అనంతరం బాల్య వివాహాలను ఆపుదాం బాల్యాన్ని రక్షిద్దాం ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్,వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు,మహిళా పోలీస్ నాగహారిత,ఉపాధ్యాయులు సుబ్బరాయుడు,చంద్రశేఖర్, హరికుమార్,మాధవి లత,సుధాకుమారి,హరిత పార్వతమ్మ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువుల అమ్మితే లైసెన్స్ రద్దు....



**వెలుగోడు జనవరి 24 పల్లె వెలుగు** వెలుగోడు మండలం స్థానిక ఎరువుల దుకాణాల్లో ఆత్మకూరు ఏడి ఆంజనేయ వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలో 350 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ప్రస్తుతం రైతులు రబీ వరి నాట్లు వేస్తున్నారని అవసరం మేర ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువుల దుకాణదారులను ఎరువులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. యూరియాతో కలిపి ఇతర కాంప్లెక్స్ కానీ బయోలు కానీ అమ్మకాలు జరపకూడదని అట్టి సమస్యలు ఉంటే రైతులు వ్యవసాయ అధికారుల ద ృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ తనిఖీల్లో భాగంగా దుర్గ భవాని ఫర్టిలైజర్స్, శ్రీనివాస్ కెమికల్స్ మన గ్రోమోర్ సెంటర్, వెలుగోడు సొసైటీ, విమల ఫర్టిలైజర్స్ తదితర ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. స్థానిక రైతు సేవ కేంద్రంలో ఎరువుల యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు రామక ృష? నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# చిన్న పిల్లల ఆధార్ నమోదును పరిశీలించిన అధికారులు

**మహానంది జనవరి 24 పల్లె వెలుగు** చిన్న పిల్లల ఆధార్ నమోదు కేంద్రాన్ని ఎంపీడీవో మహబూబ్ దౌల పరిశీలించారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామ సచివాలయంలో ఆధార్ నమోదు స్పెషల్ క్యాంపును పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ 0 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత,ఈవోఆర్డి నాగేంద్రుడు,అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి-ఎస్సై



-: పాములపాడు జనవరి 24పల్లె వెలుగు
పాములపాడు-మండల కేంద్రమైన పాములపాడులో, ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, యువతతో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఎస్సై- సురేష్ బాబు ఆధ్వర్యంలో ఈ హెల్మెట్ వాడకంపై నిర్వహించిన అవగాహన ర్యాలీ పాములపాడులోని మెయిన్ రోడ్లమీద, కేజీ రోడ్డుపై, బస్టాండ్ సర్కిల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ టూ వీలర్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మ ృత్యువాత పడుతున్నారని, గాయలపాలు అవుతున్నారన్నారు.

ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని,తమకి ఏమైనా ప్రమాదం జరిగితే, తన కుటుంబానికి నష్టం జరుగుతుందనే విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినా చిన్న చిన్న దెబ్బలు తగిలి ప్రాణాపాయం లేకుండా బయటపడవచ్చని,

ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని




విజ్ఞప్తి చేస్తున్నామని,

రోడ్డు మీదకు వచ్చినపుడు ఖచ్చితముగా హెల్మెట్ ధరించాలని, లేనియెడల పోలీసులు వాహనదారులపై అపరాధ రుసుము విధిస్తామని,

మీ వాహనాలపై గల పాత చలానాలు చెల్లించాలని, లేనియెడల మీ యొక్క వాహనము సీజ్ చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాములపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై-కె.సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుళ్లు రామేశ్వరయ్య, రమణ, కానిస్టేబుళ్లు రసూల్, ఖాజా, టవేశ్వర్, జూటూరు తిరుపతయ్య, యువత పాల్గొన్నారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



శ్రీశైలం జనవరి 24 పల్లె వెలుగు లోక కల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి (24.01.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.

ప్రక ృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.

కాగా ఈ ప్రక ృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.

చతురుజేలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,

సర్పంలో చుట్టబడిన ధమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కరా?భరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.

కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.

ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.

అనంతరం పంచామ ృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.

# కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేకవిధానాలకు నిరసన.




**జనవరి 26 న జరుగు బైకు ట్రాక్టర్ ర్యాలీ**

**బైకు ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయండి.**

**కార్మిక రైతు సంఘాల సమన్వయ కమిటి పిలుపు.**

బేతంచెర్ల జనవరి 24( పల్లె వెలుగు స్థానిక పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో ఏపి. రైతు సంఘం బేతంచెర్ల మండల మండల కార్యదర్శి పి. రామ మోహన్ అధ్యక్షతన శుక్రవారం రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశనికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులువి సుబ్బరాయుడు హాజరై మాట్లాడుతూ, కరోనా కాలంలో ఏడాదిపాటు సాగిన రైతు ఉద్యమంనకు, తలవంచిన కేంద్ర ప్రభుత్వం, 3నల్ల చట్టాలను రద్దు చేస్తామని లిఖిత పూర్వకంగా వ్రాసి ఇచ్చి, రద్దుచేసింది .అయితే రాత పూరార్వక ఇచ్చి, రద్దు చేసిన హామీలను గాలికి వదిలేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చట్టాలలోని విధానాలను తిరిగి తీసుకు తె స్తుంది కేంద్ర ప్రభుత్వం. కొత్తగా తీసుకు వచ్చిన సహకార చట్టం,వ్యవసాయ సాంకేతిక చట్టం మొత్తం రైతంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం కిందకు తెచ్చేందుకు చేసినవే.సహకార చట్టం మార్పుల వల్ల,సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలు మొత్తాన్ని కార్పొరేట్ కంపెనీల గొడుగుల క్రింద చేర్చడమే లక్ష్యంగా ఉన్నాయన్నారు. సహకార వ్యవస్థలన్నీ ప్రైవేట్ కంపెనీల హస్తగతమవుతాయన్నారు .రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల విధానమే లేదు.అందుకోసం కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను,




కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిచాలన్నారు. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధరలు అమలు చేయాలని,పంటలకు ఉచిత భీమా ప్రకటించాలని, రైతులపై ఉన్న అని రకాల అప్పులను రద్దు చేయాలని,ఏప్రిల్ నెల ఒకటి నుండి అమలు చేయదలచిన 4 లేబర్ కోడ్ లను నిలిపి వేయాలని కోరారు.అందువల్ల కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసనగా ఈ నెల 26 వతేది ఆదివారం జరిగే ట్రాక్టర్, మోటార్ సైకిల్ ర్యాలీ లో, రైతులు కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసులు,శేషిరెడ్డి రైతుసంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల లోని వాడవాడలా ఫాగింగ్.



సిరివెళ్ల.పల్లె వెలుగు దోమల పై దండ యాత్ర శిరివెళ్ల : - మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలో దోమలపై దండయాత్ర మొదలైందని వాడవాడల పాగింగ్ పొగ ద్వార దోమల ఉధ ృతి నియంత్రణకు ఉత్పత్తి నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టినట్లు గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర,వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్, శానిటేషన్ సిబ్బంది తదితరుల సమక్షంలో శుక్రవారం ఫాగింగ్ ప్రక్రియను ముమ్మరం చేసినట్లు తెలిపారు. రోజుకు కొన్ని వార్డుల పరిధిలో ఫాగింగ్ యంత్రాలతో దోమల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు ఈఓ అశ్విని కుమార్ తెలిపారు. దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రధమంగా ఫాగింగ్ చేస్తున్నామని, దోమల వ ృద్ధి చెందే డ్రైనేజీ కాలువలు ప్రధాన కూడల సమీపంలో ఉన్నటువంటి డంప్ ఏరియాలలో నీటి నిలువ ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నామని ఈఓ తెలిపారు.

# అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

కొత్తపల్లి: జనవరి 24 పల్లె వెలుగు రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి మహేష్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మన గ్రోమోర్ ఎరువుల దుకాణంను ఆయన తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఎరువులను, రసాయనిక మందులను అధిక ధరలకు విక్రయించ కూడదన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అమ్మకాలు జరిపిన ప్రతి ఎరువు, రసాయనిక మందుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అమ్మకం జరిపిన ప్రతి ఎరువు, రసాయనిక మందుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. దుకాణదారులు నకిలీ మందులు, ఎరువులు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులు పక్కాగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం తనిఖీలో భాగంగా నిలువ రిజిస్టర్లను, బిల్లు బుక్కులను మరియు ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు.



# సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు

కొత్తపల్లి: జనవరి 24 పల్లె వెలుగు మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరంలోని ఎగువ పుష్కర ఘాట్ వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలో శుక్రవారం పుష్యబహుళ దశమి రోజున లలితా దేవి అమ్మవారికి,శివలింగానికి భక్తులు ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శివలింగానికి క ృషా?జలలాతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు చేసుకొన్నారు. అదేవిధంగా రోజురోజుకు శ్రీశైలం జలాశయం నీటిమట్టం తగ్గుతుండడంతో ప్రాచీన సంగమేశ్వరాలయం గోపురాలు నీటిపై తేలియాడుతున్నట్లు భక్తులకు దర్శనమిస్తున్నాయి. దీంతో సందర్శకులు, భక్తులు ప్రాచీన సంగమేశ్వరాలయ గోపురాలను దూరం నుంచి చూస్తు తిలకిస్తున్నారు.





# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 24పల్లె వెలుగు తిరుపతి లోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు ఈ నెల 26 న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్, తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య శుక్రవారం ఉదయం పరిశీలించారు. నగరపాలక సంస్థ, తుడ సంయుక్తంగా పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న ఏర్పాట్లు అన్ని పక్కగా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు బాగా చేయాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ను ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్ కు వచ్చే అధికారులు, సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కమిషనర్ వెంట తుడ, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్లు క ృషా?రెడ్డి, శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, తుడ ఈ.ఈ. రవీంద్ర, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 1 తణుకు పర్యటన





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తణుకు: చీఫ్ బ్యూరో జనవరి 24, పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి ఫిబ్రవరి 1న తణుకు పర్యటనకు అనుకూలమైన పీఎంఏవై- ఎన్టీఆర్ నగర్స్ హౌసింగ్ లేఅవుట్లను, హెలిపాడ్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు. తేతలి, మండపాక లేఔట్లను, ఎస్ ఎన్ వి ఎం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని హెలి ప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష పీఎంఏవై- ఎన్టీఆర్ నగర్స్ గృహప్రవేశాలు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణం నుండి ప్రారంభించేందుకు మరియు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతీబ్ కౌశల్ భానో, తాహసిల్దార్ దండు అశోక్ వర్మ, హౌసింగ్ పీడీ వై.హరనాథ్, హౌసింగ్ డీఈలు పిచ్చయ్య, వెంకటరమణ, జిల్లా విద్యుత్ శాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు

# ఇళ్లనిర్మాణాలను వేగవంతం చేయాలి



**కొత్తపల్లి: జనవరి 24 పల్లె వెలుగు** గిరిజన గూడెలలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి చింతామణి సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గిరిజన గూడెలలో పీఎం జన్మన్ కార్యక్రమం ద్వారా నిర్మితం అవుతున్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజనులకు 170 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. ఇందులో 30 మంది గిరిజనులకు ఇళ్ల స్థలాలు లేవన్నారు. శివపురం-16, కొత్తపల్లి-11, గుమ్మడాపురం-1, ఎర్రమఠం-2 మంది గిరిజనులకు ఇళ్ల స్థలాలు లేకపోవడంతో వారికి స్థలాలు కేటాయించామన్నారు. అదేవిధంగా శివపురం గూడెంలోని గిరిజనులకు స్థలంలేక పోవడంతో, ఫారెస్టు స్థలం ఉందని ఆటవీశాఖ అధికారులతో మాట్లాడి సమస్యలేకుండా చేసి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణి, గృహనిర్మాణశాఖ డీఈఈ నాగరాజు, ఏఈ పాండునాయక్, ఐటీడీఏ ఏపీఓ రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల స్థలాల అమలుకు చర్యలేవి :సీపీఐ



**నందికొట్కూరు జనవరి 24 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో పేదల ఇళ్ల స్థలాల కోసం గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు అమలు తీర్మాన్నించిందని ఈ మేరకు మార్గదర్శకాలు రూపొందించి సత్వరమే అమలుకు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ .రంగ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక నందికొట్కూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఏపీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ ,సిపిఐ పగిడ్యాల మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ,మహానంది, దినేష్ వినోద్, వీరేంద్ర,సిపిఐ నాయకులు నాగేంద్ర ,సునీల్,తదితరులు ఉన్నారు

# రాజకీయాలకు గుడ్ బై:? విజయసాయిరెడ్డి

**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 24 పల్లె వెలుగు**

ఏపీలో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు వైసీపీ నేత, వైఎస్ జగన్ సన్నిహితుడు విజయసాయి రెడ్డి ట్వీట్ చేశారు. రేపు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత నిర?యమని, ఏ పార్టీలోనూ చేరడం లేదని తెలిపారు. జగన్ కు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

చంద్రబాబుతో ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. పవన్తో చిరకాల స్నేహం ఉందని, భవిష్యత్తు వ్యవసాయం అంటూ రాసుకొచ్చారు.



# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



**మహానంది జనవరి 24 పల్లె వెలుగు** వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశ్యమును వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్రుడు,ఏపీఎం శ్రీనివాసులు, సీసీలు,వివోఏలు,గ్రామ స్థాయి శిక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

# మరణంలేని నాయకుడు పరిటాల రవి



## రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత

**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 24 పల్లె వెలుగు** పరిటాల రవికి మరణంలేదని, నేటికీ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి ఉన్నారని, ఆయన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత కొనియాడారు. పరిటాల రవి వర్ధంతి సందరరేగా శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఆయన ఘాట్ వద్ద ఎమ్మెల్యే పరిటాలసునీత, ఇతర ఎంపీ,ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. పోరాట యోధుడు రవి అని, ఆనాటి అరాచక శక్తులపై పోరాడి నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆనాడు పరిటాల రవి చేసిన పోరాటాలు, ఉద్యమాల కారణంగా మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సుఖ శాంతులతో జీవనం సాగించగలిగారన్నారు. తన తండ్రి రామచంద్రారెడ్డితో రవికి మంచి అనుబంధం ఉండేదన్నారు. ఒకనాడు తన తండ్రికి రవి ఫోన్ చేసి, సవితమ్మను ఎంటీసీగా పోటీ చేయాలని సూచించారని అన్నారు. ఆమె నీ వారసురాలు అంటూ తన తండ్రికి రవి ఆనాడే స్పష్టం చేశారన్నారు. మనుషుల వ్యక్తిత్వాలను చదవగలిగే శక్తి రవి సొంతమన్నారు. తనను ప్రేమిస్తే,ప్రాణమిస్తారని, ద్వేషిస్తే అదే స్థాయిలో గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లినా పరిటాల రవి అభిమానులు ఉన్నారన్నారు. ఇటీవల మంత్రిగా పర్యటనలకు వెళ్లగా, తన నియోజక వర్గం తెలుసుకుని, పెనుకొండ పరిటాల రవి ప్రాంతమని తెలిపారన్నారు. పరిటాల రవికి మరణం లేని నాయకుడని, ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని పరిటాల ఎంతో తపించారన్నారు. ఆనాటి రోజుల్లో రాయలసీమకు నీరు ఇవ్వాలంటూ అల్మెట్టి డ్యామ్ దగ్గర ఆందోళనకు దిగిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.



**భయం తెలియని సునీత**

భర్త చనిపోయినా ఆయన ఆశయ సాధనకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంతో తప్పించారని మంత్రి సవిత తెలిపారు. ఎందరో వచ్చి నీకెందుకు రాజకీయాలు పిల్లలతో జాగ్రత్తగా ఉండు అంటే..తాను పరిటాల రవి భార్యను,భయపడే ప్రసక్తే లేదని సునీత స్పష్టం చేశారన్నారు. ప్రజలకు మేలు చేయడానికే నిర?యించారన్నారు. రాప్తాడు నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. 2014-19 మధ్య

ఆమె చేసిన అభివృద్ధే నేటికీ కనిపిస్తోందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ నియోజక వర్గంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొచ్చారన్నారు. అందుకు సీఎం చంద్రబాబునాయుడు అంగీకారం తెలపడంతో, నిండు సభలో సునీత కళ్లవెంట ఆనందబాష్పాలు రాల్చారన్నారు. అదీ నియోజక వర్గ అభివృద్ధికి ఆమెకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్ కూడా తండ్రి బాటలోనే నడుస్తూ,పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పరిటాల కుటుంబం ప్రజల కోసం జీవిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

**పెనుకొండలో పరిటాల రవి విగ్రహం**

20 ఏళ్లే కాదు చిరస్థాయిగా ప్రజా నాయకుడు పరిటాల రవి ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని మంత్రి సవిత తెలిపారు. ఆయన విగ్రహాన్ని పెనుకొండలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పరిటాల అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# వానాల,పాములపాడు గ్రామ శివారులలో డ్రోన్ కెమెరాలతో నిఘా



**పాములపాడు జనవరి 24 పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా ఎస్పీ- అధిరాజ్ సింగ్ రాణా(ఐపీఎస్) ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి ల సూచనలతో ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో వాడాల,పాములపాడు గ్రామాల శివారులలో నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాల ద్వారా పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట ఆడడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఘటనా స్థలాలకు వెళ్లకుండా ఉన్నచోటు నుంచే నేరాలను పసిగట్టడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు మౌలాలి,టవేశ్వర్, తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది

# పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ధారణ..





ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి 24:పల్లె వెలుగు 2025-26 కు సంబంధించి వివిధ పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను నిర్ధారించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయ, మత్స్యశాఖ, ఉద్యాన, పశుసంవర్ధకశాఖలకు సంబంధించి వివిధ రకాల రుణాల మంజూరుకోసం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను నిర్ధారించినట్లు చెప్పారు. వివిధ పంటలు, పాడిపశువుల పెంపకానికి, చేపల పెంపకానికి సంబంధించి పెంచిన రుణపరపతి వివరాల ప్రతిపాదనలను రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీకి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిసిసిబి సిఇఓ ను ఆదేశించారు.



సమావేశంలో డిసిసిబి సిఇఓ తిలక్ నారా, నాబార్డ్ డిడిఎం పి. అనీల్ కాంత్,ఎల్ డిఎం డి. నీలాద్రి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.కె. హబీబ్ భాషా, ఉద్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్, సెరీకల్చర్ డిడి డి. వాణి, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, కూరగాయల రైతుసంఘం జిల్లా ప్రెసిడెంట్ కట్టా భాస్కరరావు, కొబ్బరి రైతు సంఘం నాయకులు ఘంటా పాపారావు, పశుసంవర్ధకశాఖ, మార్కెటింగ్ అధికారులు, పలువురు బ్యాంకు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.





## ఉమ్రా యాత్రకు వెళుతున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి

నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . పల్లె వెలుగు ):నంద్యాల నియోజకవర్గం నుంచి ఉమ్రా యాత్రకి వెళ్తున్న ముస్లిం సోదరులకు చాబోలు మసీదులో నిర్వహించిన వీడుకోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్టేట్ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ %ు% డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ ఇలియాస్ , కాంట్రాక్టర్ గుర్రప్ప , సద్దాం , మాబు , ధనుంజయ , అరవన్న (నాయుడు) , రామచంద్రుడు , బాల ఉసేని , సద్దాం హుసేని మరియు ముస్లిం మైనార్టీ నాయకులు మరియు చాబోలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు





# మాబడికి దారి చూపించండి.... సారూ,

### నాలుగు గ్రామాల విద్యార్థులు బడికి పోయేందుకు ఇబ్బందులు,
### విద్యార్థుల చదువును అడ్డుకుంటున్న హైవే రోడ్డు,

ఆత్మకూరు జనవరి 24పల్లె వెలుగు కర్నూలు నుంచి విజయవాడ వరకు హైవే రోడ్డు వే సెందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది, దీంతో ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉదయాన్నే బడి సంచి పట్టుకుంటే పోయేందుకు దారి లేకపోవడంతో అవస్థలు పడుతూ మా బడికి దారి చూపించండిసారూ అంటూ వేడుకుంటున్నారు, వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ముష్టపల్లి, సిద్ధపల్లి, డైరీ కొట్టాల, పెద్ద అనంతపురం, గ్రామాలకు వెళ్లి రోడ్డుకు అడ్డంగా హైవే రోడ్డును నిర్మిస్తున్నారు, అయితే నాలుగు గ్రామాలకు వెళ్లేందుకు దారిని ఏర్పాటు చేయాల్సిన అధికారులు అవేవీ పట్టించుకోకుండా తమ పనులు తాము చేసుకుంటూ వెళ్లడంతో గ్రామాలకు ఎటు వెళ్లాలో తెలియక దారి వెతుక్కొని చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తుందని అంటూ గ్రామస్తులు ఇటు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఉదయాన్నే లేచి ఆత్మకూర్ పట్టణంలోని పాఠశాలలు కళాశాలల కు రావాలంటే హైవే నిర్మాణంతో చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని దీనివల్ల దూరం పెరిగి పాఠశాల కళాశాలలకు సమయానికి చేరుకోలేక పోతున్నామని వాపోతున్నారు, హైవే నిర్మించే అధికారులు గాని కాంట్రాక్టర్లు గాని పరిసర గ్రామాలకు వెళ్లి దారులను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎవరేమి చేస్తారులే అనే నిర్లక్ష్యం ధోరణి వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొని%శీ%ది ఇదేమని



ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తే నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారని ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామంటూ విద్యార్థులు వాపోతున్నారు, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా బడికి దారి చూపించి సమయానికి పాఠశాలకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని నాలుగు గ్రామాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు,

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ....సిరివెళ్ల :పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఓబుల్ రెడ్డి గత కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు అక్కడికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి టిడిపి ప్రభుత్వం భూమా కుటుంబం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని తెలపడం జరిగింది...



## బాలికల విద్యతోనే దేశాభివృద్ధి : డోన్ రూరల్ ఎస్సై మమత



డోన్ పల్లె వెలుగు జనవరి 24 జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మాణిక్యం శెట్టి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోన్ రూరల్ ఎస్సై మమత మాట్లాడుతూ బాలిక విద్యతోనే దేశాభివ ృద్ధి సాధ్యమవుతుందన్నారు. బాలికలకు చాలా హక్కులున్నాయని అన్నారు. బాలికలందరూ చదువుకునే హక్కు ఉందని, ప్రభుత్వం కూడా బాలికలు చదువుకోవడానికి చాలా రకాల పాఠశాలలు ఉన్నాయన్నారు. ఏదైనా కష్టం వచ్చినా బాలికలు ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని అన్నారు. ప్రతి బాలిక ఒక లక్ష్యంతో చదువుకున్నప్పుడే బాలికలు సమగ్ర అభివ ృద్ధి చెందినట్లు అవుతుందని అన్నారు. బాల్య వివాహాలు చట్టం ఉందని, బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే వారికి పోలీసులు అండ ఉంటుందని తెలియజేశారు. బాలికలుగా మిమ్ములను మీరు కాపాడుకోవడానికి చాలా హక్కులున్నాయని, మీరు పోలీసులకు సమాచారం అందిస్తే మీ సమస్యలు పరిష్కారం చేయడానికి ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అతిథిగా జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాసం రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జులు ఎం జె పి స్కూల్ నుండి అరుణకుమారి, అనురాధ, కేజీబీవీ పాఠశాల నుండి సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు రామాంజనమ్మ, ప్రజ్వల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




## తిమ్మాపురం మోడల్ స్కూల్ విద్యార్థినికి రాజ్ భవన్ కు ఆహ్వానం



మహానంది జనవరి 24 పల్లె వెలుగు మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ఇంటర్ చదువుతున్న గీతా వాణి అనే విద్యార్థినికి అరుదైన గౌరవం దక్కింది. 76వ గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ తో నిర్వహించే అట్ హోమ్ కార్యక్రమానికి ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల చేసిన జీవవైవిధ్య ప్రాజెక్ట్ విప్రో ఏర్తి యన్ జాతీయ అవార్డుకు ఎంపికైనది. ఈ క్రమంలో ఆమె ప్రధాన పాత్ర పోషించినందుకు ఈ అరుదైన గౌరవానికి ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఎందరో అవార్డు గ్రహీతలు,విశిష్ట సేవ పురస్కారాలు అందుకున్న వారి సరసన నిలబడేందుకు గీతా వాణికి అవకాశం దక్కడం అభినందనీయమని ప్రిన్సిపల్ తెలిపారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com